


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 02-11-2019 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 47 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పొరుగు రాష్ట్రాల్లోనూ
# ఆరోగ్యశ్రీ అమలు

- చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్‌లలో అమలు
- వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- 716 జబ్బులకు ఈ పథకం ద్వారా చికిత్స
- విశ్వాసం, నమ్మకం, చికిత్స ప్రధానం
- ఆరోగ్యశ్రీద్వారా ఎంతోమందికి పునర్జన్మ
- పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్



వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెన్నైలోని ఎంఐఓటీ, బెంగుళూరులోని ఫోర్టిస్, హైదరాబాద్‌లోని మెడ్‌కవర్ ఆసుపత్రుల డాక్టర్లు, అక్కడి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. చికిత్సల విధానంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తమ రాష్ట్రానికి చెందిన

అమరావతి : ఇతర రాష్ట్రాల్లోనూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తించనుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుల్లో ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో వారిని బాగా చూసుకోవాలంటూ వైద్యులను కోరారు. ఎంతో విశ్వాసం, నమ్మకంతో చికిత్సకోసం ఏపీ వారు తరువాయి 2లో..

## భారత్-జర్మనీ మధ్య
# 20 ఒప్పందాలపై సంతకాలు

- మోదీ-మెర్కెల్ సమావేశం అపూర్వ ఘట్టం
- ప్రధాని కార్యాలయంలో మెర్కెలుకు ఘనస్వాగతం

న్యూఢిల్లీ: రెండ్రోజుల అధికార పర్యటన కోసం గురువారం రాత్రి భారత్‌కు చేరుకున్న జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌కు ఘన స్వాగతం లభించింది. ప్రధాన మంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర ప్రసాద్ ఆమెకు విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం ఉదయం ఆమెకు రాష్ట్రపతి భవన్ వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ మెమెరియల్ వద్ద బాపూజీకి నివాళులర్పించారు. ఏంజెలా మెర్కెల్ పలు కార్యక్రమాల్లో బిజీగా ఉంటారని అధికార వర్గాలు తెలిపాయి. ప్రధాని తరువాయి 2లో..



## అందరి అభినందనలతో విజయాలు సుసాధ్యం

ఘనంగా వరుణ్ బజాజ్ సీఈవో శ్రీనివాస్ జన్మదిన వేడుకలు -- వార్త 8లో..

## సిట్ విచారణ ప్రారంభం
## భూ కుంభకోణాలపై ఆరా

నవంబర్ 7వ తేదీ వరకు ఫిర్యాదుల స్వీకరణ



విశాఖపట్టణం : టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలను విచారించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ శుక్రవారం నుంచి తన విచారణను ప్రారంభించింది. విచారణ బృందానికి మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేతృత్వం వహిస్తుండగా, మాజీ ఐఏఎస్ అధికారిణి అనూరాధ, రిటైర్డ్ జడ్జి భాస్కరరావు సభ్యులుగా ఉన్నారు. తరువాయి 2లో..

## కేసుల తీర్పులో ఫోటోలే సాక్ష్యం

- మంచి ఫోటోగ్రఫీతోనే టూరిజం అభివృద్ధి
- ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- ఫోటోగ్రాఫర్ జర్నలిస్టుల అవార్డుల వేడుకలు



అమరావతి: విజయవాడలోని కల్చరల్ ఆఫ్ సొసైటీలో ఫోటోగ్రాఫర్ జర్నలిస్టుల అవార్డు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ తరువాయి 2లో..



## అనుకున్న టైముకే పోలవరాన్ని అందిస్తాం

నీటిపారుదల శాఖా మంత్రి అనిల్‌కుమార్

తాడేపల్లి : అనుకున్న సమయానికల్లా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖా మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. నవంబర్ 1 తేదీ నుంచి పనులు ప్రారంభిస్తామని చెప్పినట్లుగానే తరువాయి 2లో..

## రాష్ట్ర అభివృద్ధిలో
# అందరూ భాగస్వాములు కావాలి

రాష్ట్ర రహదారులు భవనాల శాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం: రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన క ృష్ణదాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆనందమయి కళ్యాణ మండపంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకోసం పొట్టి శ్రీరాములు అసువులు బాసారని, ఆయనను మనం స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా వున్నదని అన్నారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్విహించడం జరుగుతున్నదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అక్షర క్రమంలోనే కాదు, ఉద్యమాలలో, సమైఖ్య భావనలో మహోన్నత చైతన్యంతో అగ్రగామిగా అవతరించిందనేది ఒక చారిత్రాత్మక వాస్తవమన్నారు. మహాత్మా గాంధీజీ అనుచరుల్లో ముఖ్యులైన తరువాయి 2లో..





## ప్రసార మాధ్యమాలపై
# ఉక్కుపాదం మోపడం సరికాదు



నాతవరం : ప్రసార మాధ్యమాల పై ఉక్కు పాదం మోపడం సరికాదని నర్సీపట్నం నియోజక వర్గ జనసేన నాయకులు రాజాన వీర సూరి చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్ర వారం విలేకరులతో మాట్లాడుతూ ఆధారం లేకుండా వార్తలు రాస్తే పరువు నష్టం దావా వేసేలా అధికారులకు అధికారాలు కట్టబెట్టడం దారుణమని మండిపడ్డారు. అంతేకాకుండా ప్రజాస్వామ్య చరిత్రలో మీడియాను అపహాస్యం చేయాలని, కట్టడి చేయాలని ప్రయత్నించ కూడదని అన్నారు. మీడియో స్వేచ్ఛకు సంబం ధించి జీవో నెంబర్ 24 30 లో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మైన మీడియా అనిచివేత దోరిని సరికాదన్నారు. మీడియా సంస్థ యజమానులు, అన్ని పత్రిక విలేకరులు ,ఎడిటర్ల, అన్ని ప్రజాసంఘాల ప్రతినిధులు కలిసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూడి చక్ర వర్తి, గుడివాడ కృష్ణ, మారిశెట్టి రాజా, మంగాళ భాస్కర్, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విశాఖపట్నంను జయప్రదం చేయండి




పరవాడ : జివియంసి యాభై అరోవవార్డు పరిధిలో గల లంకెలపాలెం గ్రామంలో యాభైఅ-రోవ వార్డు జనసైనికుడు సర్వసిద్ధి సన్యాసిరాజు భవన నిర్మాణ కార్మికులుకు కరపత్రాలును పంపిణీ చేశారు.

అనంతరము ఆయన మాట్లాడుతూ నవంబర్ మూడోవతేదీన భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా జనసేన అధ్యక్షుడు కె.పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరగబోవు " లాంగ్ మార్చ్" ఛలో విశాఖపట్నం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు.

ఈ కార్య క్రమంలో భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతము చేయాలని ఆయన కోరారు.

## దేశ ఐక్యతలో
# యువత పాత్ర ప్రధానం




భీమునిపట్నం : దేశ ఐక్యత కు యువతపాత్ర ప్రధానమని దాకమర్రి, రఘు కళాశాల ప్రిన్సి పాల్ ఆర్. కామేశ్వరరావు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు చెప్పారు. భీమిలి మండలం దాకమర్రి లో ఉన్న రఘు ఇంజినీరింగ్ కళా శాలలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. తరువాత క్యాంపస్ లో 1కె రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఐక్యం గా ఉంచాలంటే యువత ప్రధాన పాత్ర పోషించాలనీ అన్నారు. యువత తనదైన శైలిలో దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.ఐక్యత అనే భావం యువత లో ఉండాలనీ చెప్పారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్కరూ ఐక్యం గా ఉండాలని చెప్పారు. ప్రతీ ఒక విద్యార్థి ఉక్కుమనిషి లా ఉండాలనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కళాశాల చైర్మన్ కలిదిండి రఘు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ను,ప్రోగ్రాం ఆఫీసర్ ను,స్టాఫ్ ను అభినందించారు.

## పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
# డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

పెద్దాపురం : జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 14 వ తేదిన పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించడం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.రత్న కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారంపై ఈ నెల (నవంబర్) 2 వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి మరియు పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.రత్న కుమార్ అధ్యక్షతన పోలీసు, రెవెన్యూ,ఎక్సయిజ్, ఇన్సూరెన్స్ తదితర శాఖల అధికారులతో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, పారాలీగల్ వాలంటీర్లు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ తెలియజేశారు.

## నాగేశ్వరరావు దంపతులకు సన్మానం

ఎస్.రాయవరం: నక్కపల్లి మొయిన్స్కూల్ ప్రధానోపాధ్యా యులు యుటిఎఫ్ సంఘం నాయకులు నేతల నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం మొయిన్స్కూల్లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హాజరై మాట్లాడారు. నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. ఆయన వృత్తి జీవితంలో ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ఉపా ధ్యాయ వృత్తిలో పనిచేసిన వారికి ఉద్యోగ విరమణ తర్వాత కూడా సమాజంలో గౌరవం వుంటుందని, ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎంపీడీవో రమేష్ రామన్, ఎంఇఓ డివిడి. ప్రసాద్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాయి రమేష్, రాజకీయ పార్టీల నాయకులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యా యులు మాట్లాడారు. అనంతరం నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు వీను రామకృష్ణ, నానాజీ, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సతీష్, పి.వెంకటరావు, అప్పారావు, కొండలరావు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు వేమగిరి నూకరాజు, కృష్ణ మోహన్, పద్మావతి, పుష్య రాగం, భవానీ, రాచకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి
# అనూహ్య స్పందన



సబ్బవరం : మేజర్ పంచాయితీలో భాగ మైన చినగొల్లల పాలెం లో ఉచిత వైద్య శిబి రం జరిగింది. ఈ శిబి రానికి వైసిపి యువ నాయకుడు శింగంపల్లి రామకృష్ణ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారం భించారు. ఈ వైద్య శిబిరంలో 70 మంది రోగులను పరీక్షించి ఉచిత మందులను రోగులకు పంపిణీ చేసారు. బిపి,షుగర్ టెస్టులు చేసి రోగులకు మందులను పంపిణీ చేసారు. రోగు లందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసారు. స్థానిక ప్రభుత్వా సుపత్రికి చెందిన డాక్టర్లు జె.వి.దేవి, డాక్టర్ మనోజ్, సువార్తమ్మ రోగులను పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శింగంపల్లి రామకృష్ణ తన సొంత నిధులతో రోగులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్ల పైడిరాజు, పల్ల రమణ, నెమళ్ల కాంచన, పి.శివ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలీ బీచ్‌లో గల్లంతయిన విద్యార్థి నవీన్ మృతదేహం లభ్యం



భీమునిపట్నం : భీమిలి బీచ్ లో గురువారం గల్లంతయిన మరో ఇంట ర్మీడియట్ విద్యార్థి నవీన్ మృతదేహం శుక్రవారం సాయం త్రం భీమిలి ఐఎన్ఎస్ కళింగ సమీపం బీచ్ వద్ద లభ్యమైనదని పోలీసులు తెలిపారు.

# ఏటా సముద్రంలోకి 6 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు

## గీతం పర్యావరణశాస్త్ర విభాగం అవగాహన ర్యాలీ



విశాఖపట్నం : సముద్రంలలోకి ఏటా 6 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు వివిధ రూపాలలో వచ్చి చేరుతున్నాయని, అలాగే దేశంలోని పట్టణ ప్రాంతాల నుంచి రోజుకు 2600 ట్రక్కుల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు డంపింగ్ యార్డులకు వెళు తున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ర్యాలీ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్లాస్టిక్ కాలుష్యంలో భారతదేశం ప్రపంచంలో రెండవస్థానంలో వుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో అంత త్వరగా కలిసిపోవని, ముఖ్యంగా అవి క్షీణించడానికి 400 నుంచి 1000 సంవత్సరాల సమయం పడుతుందన్నారు. 2022 సంవత్సరం నాటికి భారత్‌లో ప్లాస్టిక్ వినియోగం రెండింతలు కానున్నదని ఈ దృష్ట్యా భవిష్యత్తులో వచ్చే అనర్థాలను నివారించాలంటే ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలన్నారు. ప్రపంచంలోని 127 దేశాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించారని, భారత ప్రభుత్వం సహితం ఆ దిశగా చర్యలు ప్రారంభించిందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువులను వాడడం పర్యావరణానికి, ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగంగా తగలబెట్టడం వల్ల ఊపిరితిత్తులు సమస్యలు పెరుగుతాయన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని విశాఖ వంటి పట్టణాలలో క్రమేపి నిషేధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల ప్రొఫెసర్ రాజగోపాల్, డా.సురేష్, డా.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

పొట్టి శ్రీరాములు 1952 అక్టోబరు 19వ తేదీన రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని, అదే సంవత్సరం డిశంబరు 15వ తేదీన అసువులు బాసిన రోజు నాటికి 58 రోజుల కఠోర దీక్ష చేసిన విషయం విదితమే. తెలుగు జాతి అంతటికి ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములుకు, ఇతర త్యాగమూర్తులందరికీ ఈ సందర్భంగా ఘననివాళులు అర్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి "నవరత్నాల" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా చేయుటకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రజలు కూడా తమ వంతు అభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ, 64వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు. ప్రతీ భాషలోను సంస్కృతి, చరిత్ర, ప్రాంత వనరులలో ఒక ప్రత్యేకత వుంటుందన్నారు. ఒకే భాష మాట్లాడే వారికి ఒక రాష్ట్రం ఏర్పడడం వలన సమైక్యతా భావం పెంపొందుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అనేది పోరాటాలు, సత్యాగ్రహాలు, జీవిత త్యాగాల ఫలితంగా లభించిందన్నారు. పొట్టి శ్రీరాములు తన జీవితాన్ని త్యాగం చేసారన్నారు. వారి నుండి క్రమశిక్షణ, త్యాగం వంటి లక్షణాలను పుణికిపుచ్చుకోవా లన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం, టంగుటూరి ప్రకాశం వంటి మహనీయుల జీవతచరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలని చెప్పారు.

**స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమం:**

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు మంత్రి అప్పలరామయ్య, కొయ్యాన చిన్నమ్మి, జి.దమయంతి, రావాడ లక్ష్మి నారాయణమ్మ, కోరాడ పార్వతీ దేవిలను సన్మానించారు. వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, చిత్రలేఖనం పోటీలు, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందచేసారు. ఐ.సి.డి.ఎస్. వారి వంటలకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను అందచేసారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపన చేసిన సాయిప్రశాంతికి రూ.5,000/-లు, నృత్యాలు అభినయించిన కళాకారులకు రూ.5,000/-లు మంత్రి స్వయంగా అందచేసారు. ముందుగా బాపూజీ. పొట్టి శ్రీరాములు చిత్ర పటాలకు పూల మాలలు, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైనది.

ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు సూపరెంటెండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనరు గీతాదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, జిల్లా పంచాయితీ అధికారి రవికుమార్ , బి.సి.కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జి.రాజారావు, డి.ఆర్.డి.ఎ. పి.డి. ఎ.కళ్యాణ చక్రవర్తి, మెప్మా పి.డి. ఎం.కిరణ్ కుమార్, ఐ.సి.డి.ఎస్. పిడి జయదేవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మెంటాడ వెంకట పద్మావతి, డి.సి.ఎం.ఎస్. చైర్మన్ గొండు కృష్ణమూర్తి, అంధవరపు సూరిబాబు, సురంగి మోహనరావు, ఇంటాక్ కన్వీనరు రమణ, తదితరులు హాజరైనారు.

## భారత్-జర్మనీ మధ్య 20 ఒప్పందాలపై సంతకాలు

నరేంద్ర మోదీతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ ఏడాది మోదీ-మెర్కెల్ సమావేశం కానుండటం ఇది ఐదోసారి. మెర్కెల్ పర్యటనలో భాగంగా భారత్-జర్మనీ మధ్య సుమారు 20 ఒప్పందాలపై సంతకాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు. న్యూఢిల్లీలో జరిగే ఐదవ భారత్-జర్మనీ ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్ (ఐజీసీ)లో ఆమె పాల్గొంటారు. అనంతరం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలుసుకుంటారు. ఆ వెంటనే లోక్ కల్యాణ్ మార్గ్ నివాసంలో ప్రధానితో చర్చలు జరుపుతారు. పరస్పర ప్రయోజనాలు కలిగిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఉభయులూ చర్చలు జరుపుతారు. ఇరుదేశాల సీఈవోలు, వాణిజ్యవేత్తలతో వేర్వేరుగా ఉభయులూ సమాశమవుతారు. కాగా, మెర్కెల్ శనివారం గురుగావ్‌లో పర్యటించి వాణిజ్య వేత్తలతో సమావేశమవుతారు. ఒక జర్మన్ కంపెనీని కూడా సందర్శిస్తారు. తిరిగి జర్మనీ బయలుదేరే ముందు ఢిల్లీలోని మెట్రో స్టేషన్‌ను కూడా సందర్శిస్తారు.

## పొరుగు రాష్ట్రాల్లోనూ ఆరోగ్యశ్రీ అమలు

అక్కడకు వచ్చారని, వారు కోలుకునేంతవరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ ముందుగా హైదరాబాద్ మెడ్‌కవర్ ఆసుపత్రి వైద్యుడు కృష్ణప్రసాద్‌తో మాట్లాడారు. అనంతరం డాక్టర్ కృష్ణప్రసాద్ స్పందిస్తూ.. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఎంతో మందికి పునర్జన్మ ఇచ్చిన కార్యక్రమమన్నారు. అంకిత భావంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపుతో రాష్ట్రానికి చెందిన పేదలు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు నగరాల్లో నిర్ణయించిన ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందవచ్చు. సుమారు 17 సూపర్ స్పెషాలిటీ విభాగాలకు సంబంధించి 716 జబ్బులకు ఈ మూడు నగరాల్లోనూ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## కేసుల తీర్పులో ఫోటోలే సాక్ష్యం

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొని ఫోటో గ్రాఫర్లకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ.. తానూ ఒక జర్నలిస్ట్‌గా పని చేసి ఈ స్థాయికి వచ్చానని గుర్తుచేశారు. ఎక్కడి నుంచి వచ్చినా మన మూలాల్ని మర్చిపోకూడదని, రిపోర్టర్ కన్నా ఫోటోగ్రాఫి చాలా కష్టమైన పని అని అన్నారు. మాజీ సీఎం ఎన్టీ రామారావు చనిపోయే సమయంలో తాను జర్నలిస్టుని, ఆ సమయంలో నా కళ్ళల్లో నీటిని ఫోటోలో బంధించారని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు ఫోటోగ్రాఫర్స్ అందరితో కలిసి పని చేసిన తాను.. ఇప్పుడు వారికే అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఫోటోల సాక్ష్యంతోనే ఎన్నో కేసులు తీర్పులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ సీతారాం మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్స్‌కి అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచం అంతమయ్యేవరకు ఫోటోగ్రఫీ ఉంటుందని అభిప్రాయపడ్డారు. టూరిజం పరంగా విశాఖ రిషికొండని మరింత అభివృద్ధి చేయాలని ప్రత్యేక ప్రణాళిలు రచిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ జగనమోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం సమయంలో తల్లి కొడుకుల భావోద్వేగాన్ని ఫొటోలో బంధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విజయవాడ నగరం అంతా ఫోటోగ్రాఫర్స్ పై ఆధారపడి ఉందిని ఎమ్మెల్యే మల్లాది విష్ణు చెప్పారు. ఫోటోగ్రాఫర్స్ కి అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ రోజున ఫోటోగ్రాఫర్ ఫంక్షన్ జరగడం చాలా ఆనందరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## అనుకున్న టైముకే పోలవరాన్ని అందిస్తాం

శుక్రవారం నుంచి పోలవరం పనులుప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ సంకల్పం మంచిది కాబట్టే తమకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వెలువడిందన్నారు. పోలవరం జల విద్యుత్ ప్రాజెక్టు (పీహెచ్‌ఈపీ) పనులను థర్డ్ పార్టీకి అప్పగించేందుకు అడ్డుగా ఉన్న ఉత్తర్వులను హైకోర్టు తొలగించిన విషయం తెలిసిందే. రివర్స్ టెండరింగ్ కింద ఆగస్టులో జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ప్రాజెక్టు పనులను థర్డ్ పార్టీకి అప్పగించే ప్రక్రియను మొదలుపెట్టరాదని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను గురువారం ఎత్తి వేసింది. ఈ నేపథ్యంలో శు క్రవారం నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు మొదలయ్యాయి. పోలవరం ప్రాజెక్టుపై టీడీపీ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత తీర్పు నేపథ్యంలో టీడీపీ నేతలు కోర్టును కూడా తప్పుపడతారేమోనంటూ చురకలు అంటించారు. 70 శాతం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేశామని చంద్రబాబు అబద్దాలు చెపుతున్నారు. 2018 కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని దేవినేని ఉమా సవాల్ చేశారు. మాట తప్పడం అనేది చంద్రబాబుకు అలవాటు. టీడీపీ అధినేత చంద్రబాబులా మాట తప్పే నైజం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేదని.. అనుకున్న సమయానికల్లా ప్రాజెక్టు పనులు పూర్తవుతాయన్నారు. 86 శాతం రిజర్వేయర్లు పూర్తిగా నీటితో నిండాయి. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టును భగవంతుడి ఆశీసులతో సీఎం జగన్ పూర్తి చేస్తారు అని వ్యాఖ్యానించారు.

## సిట్ విచారణ ప్రారంభం..

అక్టోబరు 26న సిట్ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం నవంబర్ ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు సిరిపురంలోని వుడా చిల్డ్రన్స్ ఎరీనా థియేటర్ వద్ద బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుల స్వీకరణకు పదమూడు బృందాలను నియమించగా, ఒక్కో బృందంలో డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు సహాయకులు ఉంటారు. బాధితులు వివరాలను సిట్ రూపొందించిన నిర్ణీత ఫార్మాట్‌లోనే ఇవ్వాల్సి ఉంటుంది. ఫార్మాట్‌తో పాటు ఆధారాలను సిట్ ఏర్పాటు చేసిన టేబుల్ వద్ద అందజేయాలి. బాధితులకు సహాయంగా ఆరు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. 13 మండలాలకు ఒకటి చొప్పున 13 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఫిర్యాదుదారు దరఖాస్తుతో పాటు భూమికి సంబంధించిన దస్తావేజుల జిరాక్స్ కాపీలను జతచేయాలి. ఒరిజినల్స్ సైతం తీసుకెళ్లి, అధికారులకు చూపించాలి. నేరుగా ఫిర్యాదు చేయడానికి ఇష్టపడని వారికోసం ప్రత్యేకంగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలోనే కాకుండా దేశ, విదేశాల్లో ఉండే ఎన్నారైల కోసం vizagcollectorate.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను స్వీకరించనున్నారు. బాధితుల అనుమానాల నివృత్తికి 1800-42500002, 0891-2590100 నంబర్లను ఏర్పాటు చేశారు.

# పవన్ కల్యాణ్‌ని రాష్ట్ర బహిష్కరణ చేయాలి

- ఎన్నికలముందు ప్రగల్భాలు పలికి ఇపుడు కపటప్రేమ
- వైఎస్సార్సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్



పూర్ణామార్కెట్: దక్షిణ నియోజకవర్గం పాత నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవణ్ కళ్యాణ్ పై తీవ్ర స్థాయి లో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు గాజువాకలో నెలలో పదిహేను రోజులు వుంటాను అని ప్రగడ్బాలు పలికి ఓడిపోయాక కనీసం ముఖం కూడా చూపించకుండా వెళ్లిపోయి ఇప్పుడు విశాఖపట్నం మీద కపట ప్రేమ చూపిస్తూ ఈనెల 3వ తేదీన ఇసుక కొరత మీద లాంగ్ మార్చ్ అని చెప్పి రాజకీయ పబ్బం గడుపుకోవడనికి చూస్తున్నారు అని అన్నారు. వర్షాల కారణంగా నదులు నిండి ప్రవహిస్తున్న అందున ఇసుక రిచ్ లు మూతపడి ఇసుక లభ్యత సరిగ్గా లేదు, అని మరో రెండు వారాల్లో కావల్సినంత ఇసుక లభ్యత వుంటుంది అని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కానీ రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలపై లేనిపోని సందేహాలు వచ్చేలా రుద్దు తున్నారు అన్నారు, ఈ ఇసుక కొరత గత ప్రభుత్వం చేసిన ఇసుక అక్రమాలు కారణంగానే ఏర్పడింది అని అన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, నాయకులు విచ్చలవిడిగా ఉచిత ఇసుక పేరుతో పక్క రాష్ట్రాలుకు అమ్ముకున్నారు. అడ్డువచ్చిన రెవిన్యూ అధకారులు ను బెదిరించిన సంఘటనలు అనేకం. అప్పుడు ఈ పవణ్ కళ్యాణ్ ఏ ఒక్క రోజు నోరేత్తి ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. చంద్రబాబు నాయుడు దగ్గర ప్యాకేజీకి అశపడి ఆయన చెప్పినట్టు ఆడుతున్నారు. దానికి ఉదాహరానే ఎన్నికల ముందు ప్రభుత్వం పైన పోరాడల్సింది పోయి ప్రతిపక్షం లో వున్న తమపై ఆరోపణలు చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికలకు రెండు నెలలు ముందు హామీలు అమలు చేసిన పార్టీ కాదు అని ఇప్పుడు వున్న ప్రభుతం వచ్చిన అయిదు నెలల్లోనే హామీలు నెరవేరుస్తూ ప్రజలు తో పాటు మిగతా రాష్ట్రాలు సైతం అభినందించేలా చేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ ప్రజలకు అయోమయానికి గురిచేస్తున్న పవణ్ కళ్యాణ్ ని రాష్ట్ర బహిష్కరణ చేసినా తప్పులేదు అని అభిప్రాయడ్డారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డ్ అధ్యక్షులు సంకబత్తుల సన్యాసిరావు, జిల్లా సెక్రటరీ బొడ్డేటి ప్రసాద్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ బాలోత్సవం-2019ని జయప్రదం చేయండి

- విశాఖ బాలోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ
- అన్ని పాఠశాలలకూ ప్రవేశం ఉచితం



ఆరిలోవ : శుక్రవారం ఉదయం ఆరిలోవ భారతి ఇంగ్లీషు మీడియం స్కూలులో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ నవంబరు 29,30 మరియు డిసెంబర్ 1 న ఆంధ్రా యూనివర్సిటీ ఇంగ్లీషు మీడియం స్కూలు లో జరిగే విశాఖ బాలోత్సవం 2019 జయప్రదం చేయాలని పోస్టర్ రిలీజ్ చేశారు. 3 రోజులపాటు 20 అకడమిక్ ఈవెంట్స్, 20 కల్చరల్ ఈవెంట్స్ వుంటాయి. .ప్రతి అంశంలో జూనియర్స్ (5,6,7 తరగతులు), సీనియర్స్ (8,9,10 తరగతులు) మరియు కొన్ని అంశాలు సబ్ జూనియర్స్ (2నుంచి 5 తరగతులు) బేబీ జూనియర్స్( నర్సరీ నుంచి 1 వ తరగతి) కి జరుగుతాయి. అన్ని పాఠశాలలకు ప్రవేశం ఉంటుంది.

ఇప్పటికే దాదాపుగా నగరంలో వున్న పాఠశాలలకు కలసి అప్లికేషను ఇవ్వడం జరిగింది. స్కూలు యాజమాన్యం పాల్గొనే వారిని ఎంపిక చేసి పంపాలి. విసిసి వాలంటీర్లు కు అందజేయాలి. ఏదైనా స్కూలు కు అప్లికేషను అందకపోయి వుంటే ఈ నెంబర్లు కు 9398265827, 9059710077, 94994355979 ఫోను చేసి వివరాలు కనుక్కోండి. visakhabalotsavam@gmail.com మెయిల్ ద్వారా రిక్వెస్ట్ పంపించవచ్చు. బాలల్లో స ృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి బాలల ఉత్సవాలు ఎంతో సహకరిస్తాయి.

నగరంలో గతంలో ఎప్పుడూ ఇటువంటి ప్రోగ్రాం నిర్వహించ లేదని కాబట్టి విద్యా సంస్థలు, నగర ప్రముఖులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున విద్యార్థులందరినీ ఇందులో భాగస్వాములు చేయాలని కోరారు. స్కూల్ యాజమాన్యాలు పిల్లలను ప్రోత్సహించి ఆయా అంశాలలో ప్రతిభ కనపరిచేటట్లుగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ అరుణ,వి. శాంతి మరియు భారతి స్కూలు ప్రతినిధులు ఎస్. ధనలక్ష్మి, పి. పుష్పలత, ఎం.కె.వి . అఖిల ప్రతినిధులు పాల్గొన్నారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్‌ఇఆర్/19-20/116**

1. ఎన్‌డి(వి) వద్ద దాస్ (వి) హాస్టల్ గ్యాలరీ కోసం ఒక సంవత్సరం పరిధిలో మసాల్చిస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు ఎన్‌ఓఎస్‌లో 07 సేవలను, కుక్స్ మరియు 03 ఎన్‌ఓఎస్‌లో తీసుకోవటానికి ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 53,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 28 అక్టోబరు 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **08 నవంబరు 19 (1230 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0184/1920** డిజిఎమ్ (ఆర్‌పి)



రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్‌ఇఆర్/19-20/116**

1. ఎన్‌డి(వి) వద్ద ఒక సంవత్సరం పరిధిలో ఎండబ్ల్యూఇఎల్ డిపార్టమెంట్ యొక్క ఇండస్ట్రియల్ క్యాంటీన్ కోసం సురక్షిత అధికారి / పర్యవేక్షకుడు మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు ఎన్‌ఓఎస్ 04 సేవలను తీసుకోవటానికి కుక్స్ మరియు 28 ఎన్‌ఓఎస్‌లో బేరర్స్ ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 2,03,300/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 28 అక్టోబరు 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **09 నవంబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0185/1920** డిజిఎమ్ (ఆర్‌పి)


# శ్రీ మహాకామేశ్వరి పీఠంలో నాగపంచమి పూజలు



విశాఖపట్నం : నాగపంచమి నాడు ఆవిర్భవించిన మానసా దేవి, శివుని మానసిక పుత్రిక నాగదేవతగా, ఆవిర్భవించిన దినము, నాగుల చవితి మర్నాడు, నాగపంచమిగా ప్రసిద్ధి చెందింది. నవంబర్ 1వతేదీన కాలసర్ప దోష నివారణా, నాగశాంతి మహా యజ్ఞము జరిగింది. భక్తులు విరివిగా పాల్గొన్నారు. పూజలు చేయించుకొన్నారు. వివాహము కానివారు, నాగదేవతా శాప గ్రస్తులు వివాహ నిమిత్తం పూజలు చేయించుకొన్నారు. పిల్లలు లేనివాళ్లు, పిల్లలు పుట్టి చనిపోతున్నవారు పూజల్లో పాల్గొన్నారు. ఆరోగ్యం బాగోలేని వారు పూజల్లో పాల్గొన్నారు.

# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ అంశాలపై విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సమాధానమిచ్చారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వెంటనే సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. డిగ్రీ స్పెషల్ డ్రైవ్ పరీక్ష నిర్వహించాలని, హాస్టల్‌లో మరమ్మత్తులు చేపట్టాలని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ చేయాలని, ఏపీ ఆర్‌సెట్ తదితర అంశాలపై విద్యార్థులు ఫోన్ చేసి, తమ సందేహాలను, సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు.

కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండురంగా రెడ్డి, దూరవిద్య సంచాలకులు పి.హరి ప్రకాష్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు, పీజీ పరీక్షల డీన్ ఆచార్య రవీంద్రబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత విశాఖ కోసం మహిళామణుల సంకల్పం

- వైజాగపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ వుమెన్స్ వింగ్ సరికొత్త ప్రణాళిక
- స్వాగతించిన జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన



విశాఖపట్నం: ప్రస్తుతం ప్రపంచాన్నే భయపెడుతున్న అతిపెద్ద సమస్య ఏదైనా ఉందంటే.. అది ప్లాస్టిక్ భూతమే. అందుకే ఇటీవల సాక్షాత్తూ దేశ ప్రధాని మోడీ సైతం ప్లాస్టిక్ రహిత భారత్ కోసం పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మన విశాఖ జీవీఎంసీ పరిధిలో కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నారు. ఇదే సమయంలో పర్యావరణ హితం కోసం తమ వంతు సాయం చేసేందుకు వైజాగపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగం సంకల్పించింది. ఇందుకోసం సరికొత్త ప్రణాళికలను రూపొదించారు. ఓ వైపు ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టడంతో పాటు.. వాణిజ్యపరంగానూ ప్రోత్సాహకాలు అందించేలా ముందుకు సాగుతున్నారు. ఇరవై మంది మంచి నిష్ణాతులైన మహిళలను కలిగి ఉన్న వుమెన్స్ వింగ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువులను విక్రయించేందుకు విశాఖను అనువుగా చేసేలా.. మంచి ప్రదేశంగా మార్చడానికి ముందుకు సాగుతోంది. ఈ మేరకు సంస్థ అధ్యక్షులు డాక్టర్ రేఖా దత్, గౌరవ కార్యదర్శి డాక్టర్ హేమ, మహిళా వింగ్ నుంచి మరికొంతమంది ప్రతినిధులు జీవీఎంసీ కమిషనర్ సృజనను శుక్రవారం నాడు కలిసి తమ ఆలోచనలను ఆమెతో పంచుకున్నారు. జీవీఎంసీ అనుసరుస్తున్న విధానాల్లో భాగం కావడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. ఈ ఆలోచనను మున్సిపల్ కమిషనర్ స్వాగతించారు. ఈ చొరవను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిపాదనను సమర్పించాలని కోరారు.

# వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు




విశాఖ సిటీ: వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (విసిసి) చిల్డ్రన్స్ డే 2019 పోస్టరు ను శుక్రవారం మద్దిలపాలెంలో విడుదల చేయడం జరిగింది. విసిసి గత 8 సంవత్సరములుగా చిల్డ్రన్స్ డే సందర్భంగా నగరంలో వివిధ ప్రాంతాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నది. బాలలలో శారీరక మానసిక దారుఢ్యా న్ని పెంచే విధంగా ఆటలు విశిష్టతను తెలియజేస్తూ ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్న ది. ఒక ప్రాంతంలో ఉండే పిల్లలు అందరూ ఒక చోట ఈ పోటీల్లో పాల్గొంటారు. పాఠశాలలో వందల మందితో పోటీ పడడానికి సంకోచించే పిల్లలందరూ క్లబ్ నిర్వహించే ఆటల పోటీల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సంకోచం వీడి మేము పాల్గొనగలము, పాల్గొని గెలవగలము అన్న నమ్మకాన్ని ఆటలు విద్యార్థుల్లో కలిగిస్తున్నాయి. గత సంవత్సరం 100 ఏరియాలలో నిర్వహించగా ఈ సంవత్సరం కనీసం 150 ప్రాంతాలలో నిర్వహించాలని ప్లాన్ చేయడం జరిగింది. నగరంలో మధురవాడ పరదేసి పాలెం నుంచి ఆరిలోవ, మద్దిలపాలెం, జగదాంబ కంచరపాలెం, గోపాలపట్నం, పెందుర్తి, మల్కాపురం, గాజువాక, స్టీల్ ప్లాంట్ ప్రాంతాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. నవంబర్ 3 నుంచి ప్రారంభమై 14 బహుమతుల ప్రధానంతో ముగుస్తాయి. ప్రతి ప్రాంతంలో కూడా తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రోత్సహించి ఈ పోటీల్లో పాల్గొనే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గీతాంజలి, భావన, చాందిని, అనురాధ పాల్గొన్నారు.

# బీచ్ రోడ్డును మరింత సుందరంగా రూపొందించండి

## జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన



విశాఖపట్నం: రామకృష్ణా బీచ్ రోడ్డును ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి వి.ఎం.ఎం.ఆర్.డి.ఎ పార్కు వరకు మరింత సుందరంగా తీర్చిదిద్దాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా॥ జి. సృజన పేర్కొన్నారు. ఆర్.కె. బీచ్ రోడ్డును శుక్రవారం సందర్శించి పలు సూచనలు చేశారు. బీచ్ రోడ్డులో కెర్బ్‌వాల్స్, గ్రానైట్ పలకలు, రంగులు అద్దడంతోపాటు విగ్రహాలను అందంగా తీర్చిదిద్దాలని లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం రూ.38 లక్షలు మంజూరు చేశామని వెల్లడించారు. పుట్‌పాత్‌లను రఫ్ టైల్స్ వేసి రూపొందించాలని కోరారు. నగరానికి తలమానికమైన బీచ్ రోడ్డును అన్ని విధాలా మరింత సర్వాంగసుందరంగా రూపొందించాలని, ఆకర్షణీయంగా నిర్వహించాలని ఆదేశించారు.

పర్యటనలో ఎస్.ఇ శ్యాంసన్ రాజు, ఇ.ఇ.వెంకటి, డి.ఇ. శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఏఈ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. తొలుత సిఎంఓహెచ్‌తో పారిశుధ్యం నిర్వహణ, సర్వయిలెన్స్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించేలా చూడాలని సెట్‌లో ఆదేశించారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మధురవాడ : మధురవాడ లో నవంబరు ఒకటో తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిన దినం సందర్భంగా పలు చోట్ల పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అయిదవ వార్డు వైకాప అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యములో శుక్రవారం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర్లో నిర్వహించారు, ఈ సందర్భంగా మహనీయుడు అమరుడు పొట్టి శ్రీరాములు చేసెనా త్యాగాలను స్మరించుకున్నారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైసిపి ధళిత నాయకుడు కుడితి రామారావు, పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు,సూరిబాబు,భంగారు ప్రకాష్,నూకారపు బాబ్జి,పివిజి అప్పారావు, అప్ప న్న తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఇదే నేపథ్యం లో పౌర సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఎం జగదీశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు, నగర మైనారిటీ కార్యదర్శి తాటిపూడి ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అవినీతి నిర్మూలిద్దాం.. నవభారతాన్ని నిర్మిద్దాం..

## బీచ్‌రోడ్డులో ఎస్‌బిఐ వాక్‌థాన్




సాగరతీరం: అవినీతి నిర్మూలిద్దాం.. నవభారతాన్ని నిర్మిద్దాం.. అన్న నినాదం తో భారతీయ స్టేట్ బ్యాంక్ శుక్రవారం విశాఖపట్నం బీచ్ రోడ్ లో వాకథాన్ నిర్వహించారు.

జాగరూకతా అవగాహనా వారోత్సవాల లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి యంపీ ఎంవివి సత్యనారాయణ, హరితా పూర్ణిమ, మధురిబాల, నాగేశ్వరరావు మరియు శ్రీనివాసరావులు, అధికారుల సంఘ ప్రతినిధి కామ్రేడ్ ప్రవీణ్, కార్మిక సంఘ ప్రతినిధి కామ్రేడ్ కుమార్ మరియు బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రభుత్వం అవినీతి నిర్మూలన కోసం ఎన్ని చట్టాలు చేసినా ప్రజల భాగస్వామ్యం లేకపోతే అవి చట్టబండలుగానే మిగిలిపోతాయి, కానీ సఫలం కాలేవు అన్న విషయాన్ని ప్రజలలో అవగహన కల్పించడం కోసం ప్రతీ సంవత్సరం ఈ వారోత్సవాలు నిర్విహిస్తారు. కాబట్టి మనమందరం భాగస్వాములుగా మారి అవినీతి రహిత భారతావని కల్పనకు కృషి చేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు.

# విజయభాను సంపాదకీయం

## కొన్ని నిర్ణయాలు చర్చనీయాంశాలే

కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో జరిపిన విభజన ప్రక్రియ ప్రకారం- జమ్ము కశ్మీర్, లడాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు అక్టోబర్ 31వ తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి రద్దుచేయడంతో పాటు రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలితాలుగా విభజించి ఇప్పటికి దాదాపు మూడు నెలలు కావస్తున్నది. ఈ మూడు నెలల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎటువంటి ఫలితాలనిచ్చిందనేది చర్చనీయాంశం. ఒకటి- కేంద్ర ప్రభుత్వ తీసుకున్న వివాదాస్ప ద నిర్ణయం పట్ల జమ్ముకశ్మీర్ ప్రజల అభిప్రాయం ఎట్లా ఉన్నదనేది. తమ నిర్ణయాన్ని కశ్మీర్ ప్రజలు హర్షిస్తున్నట్టు కేంద్రప్రభుత్వం చెప్పుకున్నది. అదే జరిగితే కశ్మీర్‌లో ఇంతగా సమాచార దిగ్బం ధం ఎందుకు అమలవుతున్నది. బయటి వ్యక్తులను ఎందుకు కశ్మీర్ ప్రజలను కలువడానికి అనుమతించడం లేదు. రెండవ అంశం- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అంతర్జాతీయంగా ఎంటువంటి ప్రభావం చూపిందనేది. గతంలో కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలపై అనేకసార్లు లేవనెత్తింది. అయినా దీనినొక అంతర్జాతీయ వివాదంగా మార్చలేకపోయింది. భారత్ దీనిని అం తరంగిక అంశంగా చెప్పుకోగలిగింది. పాకిస్థాన్‌తో సమస్యలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలనే వాదన బలంగా వినిపించగలిగింది. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వ నిర్ణయాల మూలంగా కశ్మీర్ అంతర్జాతీయ వేదికలపై ఎక్కువగా చర్చకు వస్తున్నది. కశ్మీర్ విషయంలో అమెరికాతో సహా మధ్యవర్తులెవరూ ఉండవద్దనేది భారత్ విధా నం కానీ మోదీ ప్రభుత్వం ఇటీవల కొందరు విదేశీ ఎంపీలను పనిగట్టుకొని కశ్మీర్ సందర్శన కు ఆహ్వానించిన తీరు హాస్యాస్పదంగా మారడ మే కాకుండా అంతర్జాతీయ జోక్యానికి తలుపు లు తెరిచినట్టయింది. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కశ్మీర్ విధానం ఆంతరంగికంగా, అంతర్జాతీయంగా విఫలమైందనేది స్పష్టం. కశ్మీర్ విషయంలో అంతర్జాతీయంగా వ్యతిరేక పరిస్థితి ఏర్పడుతున్నదని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఒత్తిడిలో విదేశీ ఎంపీల బృందం పర్యటన ఏర్పాటుచేసి మరింత అభాసుపాలైం ది. బ్రసెల్స్‌లో ఉండే భారతీయ సంతతికి చెంది న బ్రిటిష్ మహిళ మాది శర్మ ఈ ఎంపీల పర్యటన ఏర్పాటుచేశారు. ఈమె ఒక రాజనీతుజ్ఞురాలు కాదు, దౌత్యవేత్తా కాదు. అంతర్జాతీయ వ్యాపార దళారిగా స్వయంగా చెప్పుకునే ఈ అనామకురాలు పర్యటన ఏర్పాటుచేస్తే అందు కు ఢిల్లీలోని దిక్కు దివాణం లేని ఒక సంస్థ నిధు లు అందించింది. యూరప్‌లోని భిన్నత్వాన్ని, ప్రజాస్వామ్య హక్కులను ఏ మాత్రం గౌరవించని రైటిస్టు భావజాలం గల ఎంపీలను ఏరికోరి కశ్మీర్ పర్యటనకు తీసుకొచ్చారు. యూరప్ దేశాల ప్రధాన స్రవంతి పార్టీల ప్రముఖులెవరూ ఈ బృందంలో లేరు. ఈ పెద్ద మనుషులకు కశ్మీర్ సాధారణ ప్రజలను కలుసుకోవడానికి అనుమతి లేదు. ప్రభుత్వానికి వంతపాడే పాత్రికేయులతో మాటా ముచ్చట నడిచింది. వీరికి కశ్మీర్‌లోని, కేంద్ర ప్రభుత్వంలోని ప్రముఖులతోనే కాదు- ప్రధాని నరేంద్ర మోదీతో కూడా భేటీకి అవకాశం లభించింది. మన దేశ పార్లమెంట్ సభ్యులకే కశ్మీర్‌లో పర్యటించడానికి అనుమతివ్వడం లేదు. మరి విదేశీ ఎంపీలకు ఈ అవకాశం ఎట్లా లభించినట్టు? ఈ తతంగమంతా కేంద్ర ప్రభుత్వమే తెర వెనుక ఉండి నడిపించిందనేది స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వమే కశ్మీర్ అంశాన్ని స్వయంగా అంతర్జాతీయ అంశంగా మార్చింది. కశ్మీర్‌ను మూడు నెలలుగా దిగ్బం ధం చేయడం వల్ల అంతర్జాతీయంగా మానవహక్కుల సమస్యగా మారిపోయింది. యాభై ఏండ్ల లో మొదటిసారిగా ఐక్యరాజ్య సమితి భద్రతామండలి అంతర్గతంగా కశ్మీర్ అంశాన్ని చర్చించింది. అమెరికన్ చట్టసభ సబ్ కమిటీ కశ్మీర్‌పై సుదీర్ఘంగా చర్చించింది. బ్రిటన్, అమెరికా రాజకీయ నేతలు, పార్టీలు కశ్మీర్ పరిస్థితిపై ఆందోళన వెలిబుచ్చడం గమనార్హం. మోదీ ప్రభుత్వం కశ్మీర్ పరిస్థితిని చక్కదిద్దడంలో, ప్రపంచానికి మన వాదన వివరించి చెప్పడంలో ఘోరంగా విఫలమైందనేది గోడ మీదరాసినట్టు కనిపిస్తూనే ఉన్నది. గతంలో కశ్మీర్ అంశా న్ని పాకిస్థాన్ లేవనెత్తినప్పటికీ అంతర్జాతీయ అభిప్రాయం భారత్‌కు అనుకూలంగా ఉండేది. ఒక దశలో కశ్మీర్‌లో ఎన్నికలు జరిపించలేని పరిస్థితి నెలకొన్నా భారత్‌పై వేలెత్తిచూపే పరిస్థితి లేదు. ఉగ్రవాద బాధిత దేశంగా భారత్ ప్రపంచ దేశాల సానుభూతిని పొందింది. కానీ ఇప్పుడు ఆత్మరక్షణలో పడిపోయింది. దాదాపు మూడు నెలలుగా కశ్మీర్‌లో తీవ్ర నిర్బంధం అమలవుతున్నది. యాభై వేల అదనపు దళాలను కశ్మీర్‌లో మోహరించారు. దేశవ్యాప్తంగా సుపరిచితులైన ఫరూక్ అబ్దు ల్లా వంటి ప్రముఖ నాయకులు కూడా నిర్బంధంలో ఉన్నారు. సెల్‌ఫోన్లు, టీవీ చానెల్స్, నెట్ పనిచేయడం లేదు. ఇంతటి తీవ్ర దిగ్బంధం విధించి, కశ్మీర్‌లో సాధారణ పరిస్థితిని ఉన్నదని ప్రపంచాన్ని నమ్మించడం ఎట్లా సాధ్యం? మొదట మన ఇల్లు చక్కబెట్టుకున్నప్పుడే బయట గెలువగలం.

## ఎలక్ట్రిసిటీలో పీక్‌లోడ్ కార్మికులను కొనసాగించాలి



విశాఖపట్నం : ఎపిఇపిడిసిఎల్‌లలో పనిచేస్తున్న పీక్‌లోడ్ కార్మికులను తొలగించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తక్షణమే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ సిఎండిని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ సచివాలయ పోస్టులకు నియామకాలు చేపట్టింది. విద్యుత్‌శాఖలో కూడా జెఎల్‌ఎం, గ్రేడ్-2 (ఎనర్జీ అసిస్టెంట్) పోస్టులను భర్తీచేసింది. దీనివల్ల కంపెనీ పరిధిలో సెక్షన్ ఆఫీసులలో పీక్‌లోడ్ కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న 241 మందిని తొలగించే విధంగా ఉత్తర్వులను జారీచేసింది. వీరంతా గత 10ఏళ్ళకు పైగా పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని అనేక పోరాటాలు నిర్వహించారు. కానీ ప్రభుత్వం వీరిని రెగ్యులరైజ్ చేయకుండా నిర్లక్ష్యం చేసింది. గ్రామ సచివాల ఉద్యోగాలు భర్తీ కారణంగా మా ఉద్యోగాలకు ఎసరు పెడుతున్నారని అనేక పోరాటాలు చేసినా ప్రభుత్వం మాత్రం ఉన్న కార్మికులను తొలగించమని చెప్పి కార్మికులను మోసం చేసిందన్నారు. వెంటనే ఈ ఉత్తర్వులు వెనక్కుతీసుకొని కార్మికులకు ఉపాధి రక్షణ కల్పించాలని నేడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) నాయకత్వంలో సిఎండిని కలిసి వినతపత్రం అందజేసారు.

## విశాఖ మ్యూజియం సమగ్ర అభివృద్ధికి రూ.10.50 కోట్లతో ప్రణాళిక

### జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన



విశాఖపట్నం: విశాఖ మ్యూజియం సమగ్ర అభివృద్ధికి రూ.10.50 కోట్లతో ప్రణాళిక రూపొందించినట్లు జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన పేర్కొన్నారు. మేరిటైం మ్యూజియం, విశాఖ హెరిటేజ్ మ్యూజియంను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మేరిటైం మ్యూజియం (సీలింగ్), పై కప్పునకు బీటలు వారి పెచ్చులూడిపోతున్నందున వాటిని పరిశీలించి రూ.39 లక్షలతో మరమ్మతులు చేపట్టాలని ఇ.ఇ. వెంకటిని ఆదేశించారు. సీలింగ్, రిపేర్లు, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్‌లను సరి చేసి సందర్శకులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విశాఖ హెరిటేజ్ మ్యూజియంను సందర్శించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరారు. మేరిటైం మ్యూజియం భవనం నిర్మించి 200 సంవత్సరాలకుపైగా అయిందని డచ్ వారు నిర్మించారని క్యూరేటర్ ఎం.ఎన్.ఎ.పాత్రుడు తెలిపారు. రెండు మ్యూజియంలను తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని పేర్కొన్నారు. మ్యూజియం అభివృద్ధికి రూ.10.50 కోట్లతో సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించినందున అనుమతి లభించిన వెంటనే చేపట్టనున్నట్లు వివరించారు. పర్యటనలో ఎస్.ఇ శ్యాంసన్ రాజు, ఇ.ఇ వెంకటి, డి.ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరిపిన వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్



విశాఖపట్నం : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమాన్ని వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఏ.యూ. మెయిన్ వద్ద నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.కాంతారావు ఆంధ్రప్రదేశ్ అవతరణకు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించటం జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు రాష్ట్రకోసం అనేక త్యాగాల చేశారు. వారి త్యాగాలు స్మరించుకుంటూ రాష్ట్రాభివృద్ధికి యువత పునరంకితం అవ్వాలన్న మహనీయుని సంకల్పం మరోసారి గుర్తుచేసుకోవటం జరిగింది. అదేవిధంగా మన తెలుగు వారి కోసం అశువులు బాసిన అమరజీవులందరికి శిరస్సువంచి నివాళులు అర్పించటం జరిగింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో మహనీయుల ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందడాన్ని ఆహ్వానిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. విద్యార్థి ఏ.యూ.అధ్యక్షులు బి.మోహన్, రాష్ట్ర కార్యదర్శి ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయకులు సిహెచ్.క్రాంతికిరణ్, సాయికృష్ణ, నిషేక్, లీలాకృష్ణ, పవన్ సంజయ్, వెంకటేష్, చిను, మహేష్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నవంబర్ 20న ప్రపంచ బాలల దినోత్సవం



భీమునిపట్నం : ప్రపంచ బాలల దినోత్సవం ప్రత్యేకమైన సందేశంతో కూడిన రోజు - శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా పిల్లలు అంతర్జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి మరియు వారి సార్వత్రిక హక్కులను చర్చించడానికి సమయం తీసుకుంటారు. గడచిన 30 సంవత్సరాల నుండి నవంబర్ 20 తారీకును ప్రపంచ బాలల దినోత్సవం గా జరుగుతుంది ముప్ఫై సంవత్సరాల క్రితం, ప్రపంచ నాయకులందరూ కలసి పిల్లల హక్కులపై ఐక్యరాజ్యసమితిలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం అంతర్జాతీయంగా, ఇప్పుడు 195 దేశాలచే ఆమోదించబడింది. ఈ ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా పిల్లల జీవితాలను మార్చడానికి సహాయపడింది. ఇది ప్రతి పిల్లల పౌర, రాజకీయ, ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక హక్కులను నిర్దేశిస్తుంది. ఈ ఒప్పందం నందు 54 హక్కులు పొందుపరచటం జరిగినది. గ్లోబల్ క్యాంపస్ ఇనిషియేటివ్ ఆఫ్ నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్లో భాగంగా విశాఖపట్నం ఓక్రిడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రపంచ బాలల దినోత్సవ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్ ఐక్యరాజ్యసమితి సమావేశాలలో పొందుపరచబడిన మూడు వారాల వేడుక, చర్చ మరియు హక్కుల ఉచ్చారణను సూచిస్తుంది. ప్రతి గ్రేడ్ 54 హక్కుల నుండి ఒక హక్కును ఎంచుకుంటుంది మరియు వివిధ కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ కార్యకలాపాల ద్వారా నగరంలోని ప్రజలలో అవగాహన పెంచుతుంది. ప్రపంచ బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా, ముఖ్య అతిథి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, మొదటి వైస్ ఛాన్సలర్-డిఎస్ఎన్ఎల్యు విశిష్ట ప్రొఫెసర్ గీతం విశ్వవిద్యాలయం .ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఓక్రిడే (ఒఅక్రిథె) విద్యార్థులను ప్రశంసించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు తప్పనిసరి విద్య యొక్క ప్రాముఖ్యతను ఆయన ఎత్తిచూపారు మరియు ఆడపిల్లలను రక్షించడం మరియు శక్తివంతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అతను పిల్లలు, దయచేసి మీ హక్కులను తెలుసుకోండి మరియు వాటిని స్వాధీనం చేసుకోవటం కోసం.మీ గొంతు పెంచండి అని సందేశం ఇచారు.

ప్రత్యేక ప్రార్థన, ప్రతిజ్ఞ, చర్చ మరియు స్కిట్ ద్వారా పాఠశాల ప్రిఫెక్చురల్ బాడీ పిల్లల హక్కులను పాఠశాలకు పరిచయం చేయడం మరియు ప్రవేశపెట్టడం యొక్క ముఖ్యాంశం. ప్రపంచానికి కనెక్ట్ అయ్యే హక్కును మరియు చిన్నతనంలో అధికారం అనుభూతి చెందాలని విద్యార్థులను ప్రోత్సహించే ప్రిన్సిపాల్ సందేశంతో ఈ సమావేశం ముగిసింది. ముగింపు విశాఖపట్నం ఓక్రిడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి: విశాఖపట్నంలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఈ అందమైన ఓడరేవు నగరంలో ఉన్న నార్డ్ ఆంగ్లియా నివాస పాఠశాల, విశాఖపట్నంలో ఉన్నత పాఠశాలగా, మనకు ప్రపంచ స్థాయి క్యాంపస్ ఉంది, ఇది 10 ఎకరాల విస్తీర్ణంలో ఉంది మరియు ఆధునిక, అత్యాధునిక సౌకర్యాలతో కూడి ఉంది. విశాఖపట్నంలో ఓక్రిడ్ ఇంటర్నేషనల్ స్కూల్లో, సంపూర్ణ మరియు ప్రతిష్టాత్మక అభ్యాసానికి మద్దతు ఇచ్చే పాఠశాలను నిర్మించాము. తల్లిదండ్రుల అంచనాలను నెరవేర్చడానికి వ్యక్తిగతీకరించిన శ్రద్ధ మరియు ఖచ్చితమైన మార్గం ఉత్తమ అభ్యాస ఫలితాలను సాధించడానికి ఉత్తమ అభ్యాస వాతావరణానికి ప్రమాణాలను నిర్దేశిస్తుంది.

## సిఎం జగన్‌ను విమర్శించే అర్హత ఎమ్మెల్సీ జగదీష్‌కు లేదు



అనకాపల్లి ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత ఎవరికీ లేదని వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక సరఫరా చేస్తూ జగన్ కోట్లాది రూపాయలు సంపాదిస్తునడంటూ ఎమ్మెల్సీ నాగజగదీష్ విమర్శలు చేయడం ఎంతవరకు సమజంస అన్నారు. తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఐదేళ్ల పాలనలో నెలకొకసారి విదేశి పర్యటనంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సొమ్మును కాజేసింది చంద్రబాబు కాదా అని నిలదీసారు. ఆరువందల హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడ నెరవేర్చకుండా రోజుకోమాట, వారానికో వేషం, నెలకొసారి విన్యాసం చేసుకుంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలను బురిడి కొట్టించి, 2.5 లక్షల కోట్లు అప్పు ప్రజల నెత్తిన మోపింది. తెలుగుదేశంపార్టీ అదినేత చంద్రబాబుది కాదా అంటూ ద్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఆరునెలలు కూడా పూర్తికాకుండానే ప్రజలకు ఇచ్చిన 80 శాతం హామీలు అమలు చేసిన ఘనత దక్కించుకున్నారని, కొనియాడారు. తెలుగుదేశం ప్రభుత్వ చేసిన అప్పుల కోసం కనీసం మాట కూడా మాట్లడకుండా చెరగని చిరునవ్వుతో అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అనేసంగతిని ఎమ్మెల్సీ నాగజగదీష్ తదితరులు గుర్తించుకోవాలని సూచించారు.

## మీడియాపై ఆంక్షలు ఎత్తివేయాలి



అనకాపల్లి ...... రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక నిరంకుశ విదానాలను కప్పిపుచ్చుకోవడానికై సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రసార మాద్యమాలపై ఆంక్షలు విధించడం తగదని ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు తీవ్ర స్దాయిలో దుయ్యపట్టారు. శుక్రవారం రింగ్ రోడ్‌లో మళ్ల ప్లాజాలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పత్రిక విలేకర్లు ప్రసారా మాద్యమాలు నిర్వహిస్తున్న ఆందోళనకు తెలుగుదేశంపార్టీ పూర్తి మద్దతుని ఇస్తుందన్నారు. మీడియాపై విధించిన ఆంక్షలను వెనక్కి తీసుకునేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని, ఆయన హెచ్చరించారు. ప్రజా స్వామ్యం రాచరికం రెండు పరస్పర విరుద్దమైన వ్యవస్దలని ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న రాజ్యంగ పరిధిలో సహేతుక సాంప్రదాయలకు అనుగుణంగా నిబందనల పరిధిలో పాలించడం ప్రజాస్వామ్యమని అన్నారు. అలా కాకుండా, నేను ముఖ్యమంత్రిని నా మాటే శాసనం అంటూ బాహుబలి శివగామిలాగా జగన్ ఆదేశాలు ఇవ్వడం సమంజసం కాదన్నారు. మీడియా వ్యవస్దను నీరుగార్చే విదంగా జివోలను విడుదల చేయడం. సిగ్గుచేటన్నారు. ప్రశ్నించడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించడం ప్రజా స్వామ్యంలో రాజ్యంగం కల్పించిన ప్రాధమిక హక్కు అన్న విషయాన్ని జగన్ గుర్తుచేసుకోవాలన్నారు. ఇటీవల కొన్ని మీడియా సంస్దలపై పాలకులు పరోక్ష సహకారంతో ఆంక్షలు విదిస్తే న్యాయస్దానం ప్రభుత్వంకు జరిమానా మొట్టికాయలు పెట్టినా విషయం మరవకముందే జగన్ మొండివైఖరితో మరళా ఆంక్షలు విదించడం సిగ్గుచేటన్నారు. గతంలో వైఎస్‌ఆర్ పక్కన పెట్టిన జివో 938 ని బయటకు తీసి తాజాగా మీడియాపై కక్ష సాదించుకోవడం దారుణమన్నారు. అత్యవసర పరిస్దితి తర్వాత కూడా రాజీవ్ గాంధీ, పరూక్ అబ్దుల్లా , జగన్నాథ్ మిశ్రా వంటి వారు పత్రికా స్వేచ్ఛకి బంగం కలిగించి, ప్రజలలో బంగపడ్డారని, పాలకులు గుర్తుచేసుకోవాలన్నారు కాశ్మీర్ వంటి చోట్లనేఆకాంక్షలు వద్దని సుప్రీంకోర్టులో కేసులు నడుస్తుంటే నిష్కారణంగా ఏపిలో మీడియాపై నిరంకుశంగా జివో విడుదల చేయడం ఆందోళన కరం అన్నారు. తక్షణమే మీడియాపై విధించిన ఆంక్షలు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, మీడియాను అనిచివేద్దామనుకుంటే, ఎంతో మంది కాలగర్బంలో కలిసిపోయారని, అటువంటి దుస్దిది వైసీపీ ప్రభుత్వానికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, సీనియర్ టీడీపీ నాయకులు గుత్తా ప్రభాకరచౌదరి, కడిమిశెట్టి నర్సింగరావు, కుప్పిలి జగన్మోహన్‌రావు, పొలిమేర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 2430 జివోను రద్దుచేయాలి

అనకాపల్లి ...పత్రికా స్వేచ్ఛను హరించే 2430 జివోను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని అనకాపల్లి సేన నాయకులు కొణతాల సీతారాం డిమాండ్ చేసారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. పాత్రికేయుల సంఘాల డిమాండ్‌ను పెడచెవిన పెట్టి ఈనెల 30న జివోను అమలు చేస్తూ ఆదేశాలు జారీచేయడం పత్రికా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు అన్నారు. వెంటనే జివోను ఉపసంహరించుకుని భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాలన్నారు. పత్రికా స్వేచ్ఛకు బంగం కలిగించే వదంగా పాలకులు నిర్నయాలు తీసుకోవడాన్ని ఖండించారు. స్వేచ్ఛను కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వానిదేనని లేని పక్షంలో ప్రజాస్వామ్యానికే మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేసారు. జివోను వెంటనే ఉపసంహరించుకున్న పక్షంలో ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, షేక్ ఉమర్, బొడ్డేడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 2430 జివోను రద్దుచేయాలి - మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి: ప్రజాస్వామ్యంలో పత్రికలది ఒక ప్రత్యేక స్థానమని, అటువంటి పత్రికల స్వేచ్ఛను అణిచివే యడం అంటే- ప్రజాస్వామ్యాన్నీ అణిచివే యడమేనని, వెంటనే జీవో నెంబరు 2430 రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్దానిక గవరపాలెంలో ఆయన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం నిరంకుశ పాలనను ప్రశ్నిస్తున్నందుకు పాత్రికేయులు పై వైసీపీ నాయకులు దాడులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నా పత్రికల స్వేచ్ఛను హరించే జీవో నెంబరు2430 ను ప్రభుత్వం విడుదల చేసింది. వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి మీడియా సంస్థలపై నిషేధం, పాత్రికేయుల హత్యలు జరుగుతున్నాయి.జవాబుదారీతనం, పారదర్శకత పాలన అంటే ప్రశ్నిస్తున్న పత్రికల స్వేచ్ఛను కాలరాయడమేనా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం వెంటనే జీవో నెంబరు 2430 ఉపసంహరించుకొని, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, పచ్చికూర రాము, పల్లెల నాగేశ్వరరావు, రొంగలి సూరిబాబు, మార్టూరు సాయి, నందారపు సూరిబాబు, రామక ృష్ణ పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**CHANGE OF NAME**

I,JILLELLA MANGATAYARU (Old Name ) W/o. Dandey Suhas Residing at D.No: 2-235, Maseed Street, Bommuru, East Godavari, AP -533124. Do hereby declared that Changed my old name JILLELLA MANGATAYARU to New name DANDEY MISSIONARY FRAGRANCE I request all to consider my name DANDEY MISSIONARY FRAGRANCE

## పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి

దేవరాపల్లి : గత ప్రభుత్వంలో జరిగిన ప్రభుత్వ పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని మండలంలోని తెలుగుదేశం నాయకులంతా కలిసి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో పరిపాలన అధికారి జి.వి.రమణకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని అన్ని పంచాయతీలలో ఎస్డీ ఎఫ్ నిధులను, అలాగే అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ బిల్డింగ్ లు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన సిసి రోడ్లు మొదలగు పనులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులపై నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ం

# వడ్డాదిలో స్వచ్ఛ భారత్

చీడికాడ : గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల మూడు రోజుల సమ్మె కారణంగా రోడ్డుపై చెత్తా, చెదారం పేరుకుపోవడంతో వీటిని తొలగించేందుకు వడ్డాదిలో శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. స్థానిక వైకాపా, కాంగ్రెస్ నాయకులు, పంచాయితీ అధికారులు గ్రామ వలంటీర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి శ్రమదానం చేశారు. స్థానిక నాలుగురోడ్లు ఊడ్చి పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించారు. ప్రజలకు స్వచ్ఛ భారత్పై అవగాహన కల్పించారు. పంచాయితీ కార్యదర్శి కెవిఎఎస్ నారాయణరావు, వైసీపీ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి, దొందా రాంబాబు, సన్యాసిరావు, శ్రీరామమూర్తి, దాడి సూరిబాబు, కృష్ణ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నాతవరం : రాజన్న రాజ్యం జగన్మోహన్రెడ్డి తోనే సాధ్యమని నాతవరం 108 సిబ్బంది అన్నారు. మండల కేంద్రమైన నాతవరం లో శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి 108 సిబ్బంది పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లా డుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆపదలో ఉన్న వాళ్ళని ఆదుకునేందుకు 2005 సంవత్సరంలో 108 ప్రారంభించారని చెప్పారు. అప్పటినుండి ఇ నేటివరకు ఆయన స్ఫూర్తితో 24 గంటలు ప్రజలకు తమ వంతు సేవ చేస్తున్నామని చెప్పారు .మా యొక్క కష్టాలను గుర్తించిన నా రాజన్న తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ జీవితాలను పెంచారని ఆనందం వ్యక్తం చేశారు .వాహన పైలట్ కి 12 వేల రూపాయలు ఉన్న జీతాన్ని ఇరవై ఎనిమిది వేల రూపాయలు, 12,500 ఉన్న ఈఎంటి జీతాన్ని 30 వేల రూపాయలకు పెంచారని ఆనందం వ్యక్తం చేశారు .అలాగే 104 పైలెట్ జీతాన్ని 26 వేల కు మెడికల్ సిబ్బంది జీతాన్ని 28 వేలకు పెంచారని చెప్పారు. దీంతో మాకు మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు సత్యనారాయణ, బాలకృష్ణ పైలెట్లు రామకృష్ణ, ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

### అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి.కుమార్



అనంతగిరి : మండలంలో గల వివిధ కారణాల వలన ఈ దిగువ పంచాయతీలలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్లకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించబడునని, అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి. కుమార్ తెలిపారు అభ్యర్థులు (పదవ తరగతి) 1-11-19, నాటికి 10,వ,తరగతి ఉత్తీర్ణులై 35 సంవత్సరాల వయసు దాటకుండా, (లోపు) ఉండాలని ఆయన తెలిపారు, దరఖాస్తులు చేసుకోవలసిన పంచాయతీలు, 1, భీంపోలు, 1,2, కోనాపురం, 2,,3, కివర్ల, 1,4, కొండిబ,1, 5, లొంగుపర్తి, 1, 6,పెదబిడ్డ, 1, 7, పెదకోట, 2,,8, వెంగడ, 2,9, ఎగువ శోభ, 1 పై పంచాయతీలలో గల అభ్యర్థులు 10-11-19, వ, తేదీలోపుగా, ఆన్ లైన్ లింకు ద్వారా గ్రామవాలంటీర్ ఏపీ గావిట్నకు దరఖాస్తులు చేసుకోవాలని పత్రికా ముఖంగా తెలియపరిచారు.

## లాంగ్ మార్చ్ను విజయవంతం చేయండి



సింహాచలం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మూడవ తేదీన జరగనున్న లాంగ్ మార్చ్ జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు ముద్దాడ వర్రపసాద్, సత్యనారాయణ, జనసేన భీమిలి నాయకులు పంచకర్ల నాగ సందీప్ పాల్గొని ని లాంగ్ మార్చ్ తాలుక గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగ సందీప్ మాట్లాడుతూ తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సమస్యలను భవన నిర్మాణ కార్మికుల తో పాటు అన్ని తరగతుల సామాన్య వర్గాల వారు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ఈ నెల 3వ తేదీన జరుగుతుంది లాంగ్ మార్చ్ ను జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎం రామానాయుడు ,సూరి, ఎం రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డుంబ్రిగుడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరరావుకు విరిగిన ఎడమచేయి

అనంతగిరి : శృంగవరపుకోట, మండలం, రాజయ్యపేటవద్ద, డుంబ్రిగుడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, (ఇన్ఛార్జి), మళ్ళేశ్వరావు అనంతగిరి ఈఓఆర్డిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఆయనకు ఎడమచేయి విరిగిపోయింది.

ప్రమాదం జరిగిన వెంటనే 108, వాహనంలో శృంగవరపుకోట ప్రభత్వాసుపత్రికి తీసుకువెళ్లి అచ్చట ఫస్ట్ ఎయిడ్ చేసి విశాఖపట్నం తరలించారు, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీజేపీ నేత మృతికి సంతాపం

చీడికాడ : బీజేపీ మండలశాఖ మాజీ అధ్యక్షుడు దొండా వెంకటేష్ (65) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన గత కొన్ని ఏళ్ళుగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. జిల్లా ఉపాధ్యక్షునిగా, కార్యవర్గ సభ్యుడుగా పనిచేశారు. వెంకటేష్ మృతికి ఆ పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్ఛార్జి ఏఆర్జీ శర్మ, మాడుగుల మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారాయణరావు, తెలుగుదేశం, వైకాపా, స్థానిక నాయకులు సంతాపం తెలిపారు.

## 3న భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర స్థాయి

# జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు

విశాఖపట్నం : సిరిపురం జంక్షన్ దరి వీఎంఆర్డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ సౌజన్యంతో భారత వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలను ఘనంగా నిర్వహించుచున్నాము. అనంతపురం నుంచి విశాఖపట్నం వరకు ఆయా జిల్లాలలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు విశాఖపట్నంలో నవంబరు 3వ తేదీ ఆదివారం సిరిపురం జంక్షన్ దరి వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలను ఆలపిస్తారు. ఈ కార్యక్రమాన్ని వీఎంఆర్ డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఆచార్య పి.ఎస్. అవధానిలు ప్రారంభిస్తారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు నిర్వహించే బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీనా హాజరయి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. ప్రతిష్టాత్మకంగా మహా నగర విశాఖలో భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమానికి మీడియా ఇన్ఛార్జిగా భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వి.రాజశేఖర్ వ్యవహరిస్తున్నారు.

## సంఖుపర్తి గ్రామములో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు పాఠాలు చెపుతున్న గిరిజన యువకుడు సుర్ర తిరుపతి



అనంతగిరి : మండలం లోని గుమ్మకోట పంచాయతీ సంఖుపర్తి గ్రామంలో ఉపాధ్యాయులు రాక పోవడంతో స్థానికంగా ఉన్న సుర్ర తిరుపతిరావు పిల్లలకు పాఠాలు చెప్పడం మొదలుపెట్టాడు. ఉపాధ్యాయులు రాలేదని అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేదని మా పిల్లలకు మేమే పాఠాలు చెప్పు కుంటున్నామని. వారు విజయభాను ప్రతినిధికి తెలిపారు. మా కోసం పిల్లల భవిష్యత్తు కోసం సుర్ర తిరుపతి బిఈడి వరకు చదువు కున్నారు ఇటువంటి నిరుద్యోగ యువతకు సిఆర్టీ పోస్ట్ ఇచ్చినట్లయిన విద్యార్థులకు అందు బాటులో ఉండి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించ గలరని ఆగ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు, పాఠశాల, ఉపాధ్యాయులు జూన్ నుంచి రాక పోవడంతో స్థానికంగా ఉంటూ చదువు చెబుతున్న బీఈడీ స్టూడెంట్. దయచేసి ఈ విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తు, స్థానికంగా ఉన్న ఈ అబ్బాయిని అదే ఉర్లోనే సీఆర్టీ పోస్టు ఇప్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తమ కుమార్తెను అత్తింటివారే ఉరి వేసి చంపేసి

# ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపణ





విశాఖపట్నం : తమ కుమార్తె ను తన భర్త, అత్తింటి వాళ్లే ఉరి వేసి చంపేసి ఆత్మహత్య గా చిత్రీకరిస్తున్నారని ఇటీవలె ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న నక్కవాణిపాలెం గ్రామం లో మృతి చెందిన తాడేల భాగ్యలక్ష్మి తల్లిదండ్రులు ఎర్ర నాగరాజు,అతని భార్య ఎర్ర చినతల్లి ఆరోపించారు...వీరు గ్రామస్తులతో కలిపి పెందుర్తి మండలం కృష్ణానగర్ లో విలేకర్ల సమావేశం లో మాటడుతూ..తమ కుమార్తె భాగ్యలక్ష్మి ని నక్కవాణిపాలెం గ్రామానికి చెందిన తాడేల సురేష్ కు ఇచ్చి 2009 లో వివాహం జరిపించారన్నారు.ఆ తరువాత కొన్నాళ్ళు వీరి కాపురం సజావు గా సాగి ఆ తరువాత తన అల్లుదు అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టారన్నారు...తన అల్లుడు సురేష్ మద్యానికి బానిసై జూదాలు,పందాలు లో పాల్గొని ఉద్యోగానికి వెళ్లడం మానేశాడు అన్నారు...అలా అల్లుడు తన కుమార్తెను బాధలు పెడ్తున్నప్పటికి తన కుమార్తె భాగ్య లక్ష్మీ భరిస్తూ వచ్చిందే తప్ప ..ఏనాడు ఇంట్లో జరిగే విషయాలు మాకు చెప్పేది కాదన్నారు...ఇదిలా ఉండగా అక్టోబర్ 30 న ఉదయం తమ కుమార్తె భాగ్యలక్ష్మి ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినిదని తమ అల్లుడు సురేష్ తమకు ఫోన్ ద్వారా సమాచారం అందించారన్నారు...తీరా వెళ్లి చూడగా ఉరి వేసుకున్న పరిస్థితిలో కనపడలేదని...ఆమెని చంపేసి ఆత్మహత్య చేసుకున్నట్టు భర్త,అత్త మాములు సృష్టించారని దీనిపై పోలీసులు సమగ్రమైన దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని తమ కుమార్తె బిడ్డ అయిన మనవరాలుకు తగిన రక్షణ కల్పించాలని కోరారు..ఐద్వా మహిళ సంఘం నాయకురాలు బి.రమణి మాటడుతూ అత్తింటి వేధింపులకు బలైన తాడేల భాగ్యలక్ష్మి మృతి పై ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరిపించి ఆమె మృతికి కారణం అయిన ఆమె భర్త సురేష్,అత్తింటివారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమం లో స్థానికి నాయకులు రాపర్తి కన్నా,క్రియేహ్నానగర్ కాలనీ వాసులు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి

## బడుగుల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ



సబ్బవరం : మండల కేంద్రంలో చోడవరం రోడ్డులో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి గురువారం మండల కేంద్రం అధ్యక్షులు గండి సన్నిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకురాలని అలాంటి ఉక్కుమహిళలను మరిచిపోకూడదన్నారు. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఏకచక్రాది పత్యంగా మన భారతదేశానికి 16 సంవత్సరాలు ప్రధానమంత్రిగాఉన్నారు. అలాంటి ప్రధానమంత్రిని మనం మరచి పోకూడదన్నారు. ఇరుగు పొరుగు దేశాలు మన దేశం మీద దాడి చేయడానికి ప్రయత్నిస్తే వారిని ఎదిరించేవారన్నారు. అటు దేశాలను అణచి వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో ఒకప్పుడు పుంజుకుంటుందని ఏనాటికైనా కాంగ్రెస్ మంచి రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. మొన్న జరిగిన మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని అలాగే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, అట్టలు వితరణ




సబ్బవరం : మండలంలోని ఆరిపాక గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జి రమేష్ ఆర్థిక సహాయంతో సమకూర్చిన అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సబ్బవరం స్థానిక ఎస్ఐ మోహన్రావు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, అట్టలు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా బట్టలు, పుస్తకాలు ఇస్తుంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి అత్యు న్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మల్లేశ్వరరావు మదర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వి సత్య గంగరాజు, సూర్యనారాయణ, నాగమణి, రాజశేఖర్, చైతన్య, పద్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం లైట్ హౌస్ ఎదురు గా ఉన్న పొట్టి శ్రీరాములు పార్క్ లో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయుకులు పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ బాషా సంయుక్త రాష్టాల ఏర్పాటుకోసం తన ప్రాణాలనే పనంగా పెట్టిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కు కారణ భూతుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయ కులు ఎస్.కరుణాకరరెడ్డి, జీరు.వెంకటరెడ్డి, భాస్కర్రెడ్డి, జె.ప్రసాద్, అల్లిపిల్లి నరసింగరావు, హరి కిరణ్ రెడ్డి, చెల్లూరి.గౌరి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అదర్స్ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి.

# ఘనంగా పాశర్ల జన్మదిన వేడుకలు



సింహాచలం : 72వ వార్డులో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ 50వ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ ఎత్తున అభిమానులు కార్యకర్తలు ఆయనకు పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వార్డు అధ్యక్షుడు పీవీ నరసింహం ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ

## అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ



టోకురు కొండిబ రహదారినకు శంఖుస్థాపన చేసిన అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ

అనంతగిరి : మండలంలో టోకురు పంచాయతీ బగమర వలస నుంచి వయా టోకురు నుండి కొండిబ వరకు ఎస్ పీ ఏ ఐటిడిఎ నిధులు కోటి యాభై లక్షల ,1,50, లక్షలు వ్యయంతో నిర్మించ తల పెట్టిన 5.7 కి,,మీ రింగు రోడ్డునకు ఈరోజు సుక్ర వారం అరకు లోయ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ తన చేతుల మీదుగ శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజల అభివృద్ధికి జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన ప్రజలు శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటు న్నామని, నేను గిరిజనప్రాంత వాసిగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ సిపి ప్రభుత్వం అభివ ృద్ధి అంటే ఏమిటో ఐదు సంవత్సరాలలో. చేసి చూపిస్తామని అందరూ మెచ్చేలా అభివ ృద్ధి చేసి ప్రజల మన్నలను చూరగొంటానని చిరకాలం ఆదివాసీల హృద యం గెలుచుకుంటానని ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందేలా నా సాయశక్తిల కృషి చేస్తానని వారు అన్నారు. ఏ సమస్య ఉన్న నాదృష్టికి తేవా లని అందుకోసమే ఎంఎల్ఏ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసామని 9391895997కు ఫోన్ చేసి నేరుగా ఫోన్ చేసి సమస్యలను నా దృష్టికి తీసుకు రావాలని వారు అన్నారు, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందివ్వడమే మా ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వపథకాలు అందకపోయిన...

ఎవరైనా అవినీతికి పాల్పడిన నాకుఫోన్ చేసి తెలపాలని వారు అన్నారు. అనంతగిరి కార్యక్రమములో అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, వైయస్సార్ పార్టీ నాయకులు, మిథుల, సుబ్బారావు, భీమవరం గంగులు, కొర్ర సూర్యనారాయణ, పాగి అప్పారావు, అధికారులు, పంచాయతీ రాజ్ ఏఈఈ, మాణిక్యం, డిఈఈ, పడాల్, ఈఈ, గిరిజన సంక్షేమ శాఖ ఏఈఈ అప్పల నాయుడు, డుంబరి గుడ ఎంపిడిఓ, మల్లేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతకాపల్లిలో ఘనంగా చవితి గైరమ్మ ఉత్సవాలు ప్రారంభం



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామంలో నాగులచవితి పర్వదినం పురస్కరించుకొని శ్రీ కోదండ సీతా రాముల ఆలయం కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వ ర్యంలో గురువారం రాత్రి చవితి గైరమ్మ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా నాగల చవితి రోజున చవితి గైరమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ సంవత్సరం కూడా చవితి గైరమ్మ ఉత్సవాలు నిర్వహించారు. పిల్లలు లేని మహిళలు తొలి గైరమ్మ పీటను నెత్తి మీద మోయడం వలన పిల్లలు పుడతారని ఆచారంగా జరుగుతుందని తెలిపారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు పాల్గొని ఈ ఉత్సవాలను ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గౌరీ పరమేశ్వరుల గైరమ్మ ఉత్సవాలు నిర్వహించడం వలన చెరువుల అన్నీ నిండి పంటలు బాగా పండుతాయని తెలిపారు.

అనంతరం గ్రామ పుర వీధిలలో ఈ చవితి గైరమ్మను, వరి దుబ్బును డప్పులు వాయిద్యాలతో ఊరేగించి శ్రీ కోదండ సీతారాముల ఆలయములో నెలకొల్పారు. భక్తులు, మహిళలు అత్యధిక సంఖ్యలో లో పాల్గొని గైరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్య క్రమంలో రామాలయం కమిటీ నిర్వాహకులు గొర్లి సన్యాసి నాయుడు, గొర్లి చినరామునాయుడు బోకం జోగినాయుడు బోడ్డి రామునాయుడు, కొల్లి సూర్యనారాయణ, లగుడు సింహాచలం, మిడతాడ సూర్యనారాయణ, బొకం శ్రీనివాసరావు, లగుడు మహేశ్వరరావు,వనం సూర్యనారాయణ, బొకం కేసరి (జగదీష్) వనం శ్రీరామ్, వెన్నెల సత్యనారాయణ, వెన్నెల స్వామి, మిడతాడ నాయుడు, వానపల్లి ముత్యాలరావు, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# 20వ విశాలాంధ్ర పుస్తక మహోత్సవం ప్రారంభోత్సవం



విశాఖపట్నం : ఈనెల 1వతేదీ నుండి 24వ తేదీవరకు పుస్తక మహోత్సవం జరుగుతుందని వీఎంఆర్ డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టర్నర్ చౌటీ ఆవరణలో ఏర్పాటుచేసిన 20వ విశాలాంధ్ర పుస్తక మహో త్సవ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో యువత పుస్తకాలు విరివిగా చదివి అపారమైన మేధాశక్తిని సొంతం చేసుకునే వారున్నారు. ఈ పుస్తక ప్రదర్శన చేయడం ఎంతో అభినందనీయమని ఆయన విశాలాంధ్ర విజ్ఞాన సమితి ప్రతి నిధులకు అభినందనలు తెలిపారు. ఒకే చోట సుమారు 20 వేల పుస్తకాలను ప్రదర్శించడం నగరవాసులకు ఇది ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విశా లాంధ్ర విజ్ఞాన సమితి కోశాధికారి జెవి సత్యనారా యణమూర్తి మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శనను తాము విశాఖలో 20 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని ప్రజలు ఎంతగానో ఆద రిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. విశాలాంధ్ర ప్రచురించే అత్యుత్తమ సాహితీ మూర్తుల సాహిత్యంతో పాటు రాష్ట్రంలో ప్రముఖ తెలుగు ప్రచురణకర్తల పుస్తకాలు, అన్ని విషయాలపై సాహిత్యాన్ని సేకరించి ఈ పుస్తక ప్రదర్శనలో అందు బాటులో ఉంచామన్నారు. అనంతరం విశా లాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ ప్రజల్లో సామాజిక చైత న్యాన్ని కల్పించి ఉన్నతమైన సమాజాన్ని అందించాలనే లక్ష్యంతో విశాలాంధ్ర విజ్ఞాన సమితి 1952లో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ స్థాపించడం జరిగిందన్నారు. ఈ బుక్ హౌస్ లను రాష్ట్రంలో అనేక నగరాలలో కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో గల ప్రముఖ ఆంగ్ల ప్రచురణకర్తల ను వివిధ రంగాలకు సంబంధించిన 50 మంది ప్రచురణ కర్తలు, 20 వేల రకాల పుస్తకాలను సేకరించి ఈ వేదికలు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. పుస్తక ప్రియులు నగర ప్రజ లందరూ ఈ పుస్తక మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమంలో అరసం అధ్యక్షులు చలసాని సుబ్బారావు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ రాజు విశాలాంధ్ర విజ్ఞాన సమితి ప్రతినిధులతో పాటు నగరవాసులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో విద్యావికాసమే ధ్యేయం

దేవరాపల్లి: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు ప్రాముఖ్యత గుర్తించాలని దేవరాపల్లి చైతన్య గోంప చారిటీ ట్రస్ట్ అధినేత ఎల్లేటి కరుణాకర్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో గత విద్యా సంవత్సరం లో 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఏటా మాదిరి గానే ఉత్తమ మార్కులు సాధించిన 6మంది విద్యార్థిని విద్యా ర్థులకు నగదు పురస్కారం తో పాటు మెమెంటో ఇచ్చి సత్క రించారు. ఈ సందర్భంగా అధినేత కరుణాకర్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

# 3న బొంకుల దిబ్బవద్ద వేంకటేశ్వరస్వామి కళ్యాణం

## కరపత్రాలు పైలా, చుక్క, సిరపురపు చేతుల మీదుగా ఆవిష్కరణ



పరవాడ : లోక కల్యాణార్ధం ఈనెల 3వ తేదీ ఆదివారం పరవాడ బొంకులదిబ్బ వద్ద కలియుగ దైవం శ్రీనివాసుని కల్యాణం అనంతరం అభిషేకాలు, భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. పరవాడ శ్రీ హరి సేవ విభా గం ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి పయిల శ్రీనివాసరావు పద్మలక్ష్మిల పర్య వేక్షణల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా శుక్రవారం పరవాడలో శ్రీనివాసుని కల్యాణోత్సావానికి సంబంధించిన కరపత్రా లను వైకాపా నేతలు పయిల శ్రీనివాసరావు, చుక్క రామునాయుడు, సిరపురపు అప్పల నాయుడులు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వైకాపా నేత శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక కల్యాణార్ధం నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి కల్యాణం కార్యక్రమం భక్తులు భాగ స్వామ్యం కావాలన్నారు. స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పునీతులు కావాలని భక్తులను కోరారు. అనంతరం నారా యణ సేవ (అన్న సమారాధన) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భక్తులు అదికంగా పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీవకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులగా అనకాపల్లి ఎంపి బి.సత్యవతి, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్, ద్రోణంరాజు శ్రీనివాసరావు, అజయ్ రాజ్ లు హాజరు కానున్నట్లు తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణ కార్య క్రమంలో నాయకులు బండారు రామారావు, ఎం.ప్రసాద్, పైల అప్పల నాయుడు,శ్రీవారి సేవ ప్రతినిధులు బి.రత్నం, వి.లక్ష్మి పాల్గొన్నారు.

## ఎ.యం.జి.స్కూల్ ఆధ్వర్యంలో

# ఉచిత వృత్తిశిక్షణా కేంద్రం ప్రారంభం



భీమునిపట్నం: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎ.యం.జి. యాజమాన్యం శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్ ఎదురుగా 14 నుంచి 25 సం. లోపు గ ృహిణులకు మరియు విద్యను కొనసాగించని విద్యార్థులకు, "లైఫ్ రింగ్" ప్రాజెక్ట్ ద్వారా, సెల్ ఫోన్ రిపేర్,బ్యూటీషన్, కంప్యూటర్, టైలరింగ్ ఉచిత వృతి శిక్షణా కేంద్రం ప్రారంభించారు. ఎ.యం.జి డైరెక్టర్ డా.అరుణ్ కుమార్, కె.మహంతి లు మాట్లాడుతూ సమాజంలో ఉన్న యువత వారి యొక్క శ్రమను పయోగించుకోవాలని, వారి అభివృద్ధికి కొరకు ఎ.యం.జి సంస్థ ఎల్ల ప్పుడూ అండగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ అవకాశంను సభ్యులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటి డైరెక్టర్ కెజియా మహంతి, సి.డి.ఓ.సునీత్ కౌమన్, సి.ఇ.ఓ సెరేన్ వివేక్, డా.రేనివేదం విద్యార్థులు, ఉపాధ్యా యులు తది తరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మునిసిపల్ హైస్కూల్ లో ఆంద్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా సినియర్ న్యాయవాది కోటా మల్లికార్జునరావు పాల్గొన్నారు. స్కూల్ అవరణలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర పై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో బాల సుబ్రమణ్యం, భీమారావు, స్కూల్ హెచ్. ఎం.సి.హెచ్ సింహాచలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఐటియు నగర మహాసభలు జయప్రదం చేయండి




మధురవాడ : మహా విశాఖ సిఐటియు నగర మహాసభలు అందులో భాగంగా జరిగే భారీ ర్యాలీని సైతం జయప్రదం చేయా లని సిఐటియు మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి పి. రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రేటర్ విశాఖ ఐదవ వార్డు పరిధి కొమ్మాది స్వయంకృషి నగర్ లో గల సిఐటియు కార్యా లయం నందు మధురవాడ జోన్ కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా కార్మికులు రోజురోజుకి సమస్యల్లోకి నెట్టు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో విఫలమైందని అన్నారు. ఉన్న ఉద్యోగులు కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, బిజెపి ప్రభుత్వం కష్టాల్లో ఉన్న కార్మికులను ఆదుకో కుండ పెట్టుబడి దారులకు కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వల్ల నాలుగు నెలల నుంచి భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని కోల్పోయారు అని అన్నారు. వీరితో పాటు లారీలు సిమెంటు స్టీలు ఇతర దుకాణాల తో పాటు మొత్తం ప్రజానీకానికి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. 3 వ తెదిన విశాఖ సిటీ లో సరస్వతి పార్కు నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగే భారీ ప్రదర్శన లో కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, ఎం.వాసు, కె.కృష్ణార్జున రావు, బి.ప్రసాద్, ఎం.మరియదాసు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా

# పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఘన నివాళులు





పెద్దాపురం : భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నవంబర్ 1 వ తేదీన ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని పెద్దాపురం ఆర్డిఓ ఎస్.మల్లిబాబు పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ ఏవో పి.చిన్నారావు, సిబ్బందితో కలిసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు.

మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19 న నిరాహార దీక్ష ప్రారంభించారని, ఈ దీక్ష ప్రజల్లో అలజడి రేపిందని, అప్పటి ప్రభుత్వం దీక్షను సమర్ధించలేదని, ప్రజలు మాత్రం దీక్షకు మద్దతునిచ్చారని తెలిపారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 వ తేదీన ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు.1953 అక్టోబర్ 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుపై ఒత్తిడి పెరిగిందని, అప్పటి అన్ని రాజకీయ పార్టీలు సమర్ధించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమమైందని తెలిపారు. 1956 నవంబర్ 1 వతేదీన అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత గత 5 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో గత ప్రభుత్వం అవతరణ దినోత్సవం నిర్వహించలేదని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అవతరణ దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రం అంతటా అవతరణ దినోత్సవ వేడుకలు ఈరోజు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్,సిబ్బందితో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే ఎంపిడిఓ కార్యలయంలోను, తహశీల్దార్ కార్యాలయంలోను కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.

# నేడు కళాకారుల ఆందోళన

విశాఖపట్నం: శుక్రవారం ఉదయం 10 గంటలకు జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కళాకారుల భారీ ఆందోళన చేపట్టనున్నాము. గ్రామదర్శిని, జన్మభూమి ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో జిల్లాకు చెందిన ఎన్నో సంఘాల కళాకారులతో ప్రదర్శనలు చేయించి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క పైసా కూడా బిల్లులు చెల్లించలేదు. లక్షలాది రూపాయలు ప్రభుత్వం కళాకారులకు చెల్లించాల్సివున్న మొఖం చాటేసింది. దీన్ని తక్షణమే విడుదల చేయాలని పేద కళాకారుల కడుపులు నింపాలని కోరుతూ జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద కళాకారుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరగనున్నాయి.



ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తదితర శ్రేణులు అనంతరం ఆయన విజయభాను ప్రతినిధితో మాట్లాడారు

## పాలసీ లను పునరుద్ధరించుకొని భీమా ప్రయోజనాలను పొందాలి

అమలాపురం: పాలసీలను పునరుద్ధరించుకుని భీమా ప్రయోజనాలను పొందాలని పాలసీదారులు తమ దగ్గరలోని ప్రధాన తపాలా కార్యాలయములో లిఖిత పూర్వకముగా అర్జీ పెట్టుకోవాలని అమలాపురం హెడ్ పోస్టాఫీసు సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. 18-09-2019 నోటిఫికేషన్ ద్వారా ' జారీ చేయబడిన తపాలా నియమాలలో సవరించ బడిన నిబంధనలు మరియు షరతులను అనుసరించి తపాలా జీవిత భీమా , మరియు గ్రామీణ తపాలా జీవిత భీమా పాలసీ దారులకు ప్రీమియం 5 సంవత్సరాల పాటు నిరంతరంగా కాలాతీతమైనటువంటి పాలసీలు 01-01-2020 తేదీ తరువాత పునరుద్ధరింపబడవని వారు తెలియజేశారు. అలాగే చివరి ప్రీమియం చెల్లించిన నాటి నుండి 5 సంవత్సరాలు పూర్తయిన పాలసీలకు సరైన ఆరోగ్య ధ్రువీకరణ పత్రము సమర్పించినచో తిరిగి పునరుద్ధరించుటకు ఒకే ఒక్క అవకాశం డిసెంబర్ 31 పల కల్పించారని మరిన్ని వివరాలకు మీ దగ్గరల్లోని పోస్టఫోను సంప్రదించాలని సూపరింటెండెంట్ కోరారు.

## ఆర్యవైశ్య సంఘంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ వేడుకలు

రావులపాలెం: అన్ని వేళలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండదండగా ఉంటుందని రాష్ట్ర పియుసి చైర్మన్ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నవంబరు 1 ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా భాషా ప్రయుక్త రాష్ట్ర సాధనకై ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఆయన రాష్ట్రం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర పియుసి చైర్మన్, శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వగృహానికి వెళ్ళి 5 సంవత్సరముల తరువాత తొలిసారిగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుచున్న సందర్భముగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వైశ్యులు పోషించిన అత్యుత్తమ త్యాగం, సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల అండదండలు ఉండాలని, అన్ని వేళలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండదండలుగా ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జగ్గిరెడ్డికి త్యాగశీలి పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని అందించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మన్యం భాస్కరరావు, మండవిల్లి వెంకటేశ్వరరావు, మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు, మన్యం భాను, మోటమర్రి సత్యనారాయణమూర్తి, బోడా రామారావు, కుసుమంచి సతీష్, సమయమంతుల చినబాబు, సమయమంతుల హనుమంతరావు, పులవర్తి గోపాలకృష్ణమూర్తి, మండవిల్లి నగేష్, మండవిల్లి చిట్టిబాబు, కుసుమంచి వెంకట్, మాతంశెట్టి ఫణి, కంకటాల హరినాధ్, మన్యం పర్వత వర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## తమ కుటుంబాలను ఆదుకోవాలంటూ ధర్నా

రావులపాలెం: గత నాలుగు నెలలుగా ఇసుక కొరతతో పనులు లేక చాలా ఇబ్బందులకు గురౌతున్నామంటూ తహశీల్దార్ యూసఫ్ జిలానికి వినతిపత్రం అందజేసారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయానికి ఆత్రేయపురం, రావులపాలెం మండలాల్లో పనిచేయుచున్న తాపీ మేస్త్రీలు, కూలీలు పెద్ద ఎత్తున చేరుకొని నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా గత నాలుగు నెలలుగా ఇసుక కొరతతో పనులు లేక ఇళ్ళు గడవడం కష్టంగా మారిందని, బయట పనులు లేక చాలా అగచాట్లు పడుతున్నామని, తమపై దయ చూపి సామాన్యునికి ఇసుక అందించి తమకు పనులు కల్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని, అలాగే నెలకు 5వేలు చొప్పున నాలుగు నెలలకు 20 వేలు ఇప్పించాలని, త్వరితగతిన సామాన్యునికి ఇసుక అందేలా తగు చర్యలు తీసుకోవాలని విన్నవించుకుంటూ తహశీల్దారుకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రాల అంగారకుడు, ఉపాధ్యక్షులు కోనాల శ్రీనివాసరెడ్డి, సెక్రటరి నల్లమిల్లి తాతారెడ్డి, అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు, ఐరన్ మేస్త్రిలు, ఎలక్ట్రీషియన్లు, వడ్రంగి మేస్త్రిలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



గాజువాక: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను గాజువాక వైకాపా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాజువాక వైకాపా శ్రేణులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైకాపా యువనేత తిప్పలదేవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహొన్నతవ్యక్తిఅని గుర్తు చేసారు. ఆయన ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన విషయాన్ని తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పరదేశి, రాజానరామారావు, పూర్ణనందశర్మ, పిట్లారెడ్డి, జి.సత్యం, మంత్రి మంజుల, ధర్మాల శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తప్పుడు ఇసుకపాలసీ జెటాక్స్‌పై వెంటనే చర్యలు చేపట్టాలి



గాజువాక: ప్రభుత్వ తీసుకున్న తప్పుడు ఇసుకపాలసీ విధానాన్ని తక్షణమే నిలిపి వేయాలని, భవననిర్మాణ కార్మిలకు ఉపయోగకరమైన విధానాన్ని అమలు చేయాలని గాజువాక 61వ వార్డు జనసేన నాయకులు జాగారపు శ్రీను డిమాండ్ చేసారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సంధర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు ఇసుకు పాలసీని వ్యతిరేకిస్తు జనసేనపార్టీ శ్రేణుల ఆద్వర్యంలో శుక్రవారం గాజువాక చినగంట్యాడ జంక్షన్ వద్ద భారీ ర్యాలీ, ధర్నాని నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు ఇసుక పాలసీ విధానం వలన భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్డున పడ్డారని, ఆర్ధిక ఇబ్బందులకు లోనైయ్యారని ఆవేదనలను వ్యక్తం చేసారు.

5నెలలు గడుస్తున్న ఇసుక విధానాన్ని సరళీకృతం చేయకుండా నిర్లక్షంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది మంచి పద్దతి కాదని అన్నారు. తక్షణమే ఇసుకను విడుదల చేయాలని లేని యెడల పోరాటాన్ని ఉదృతాన్ని చేస్తామని హెచ్చరించారు.

## పేద పిల్లలకు మిడ్-డే భోజనాన్ని ప్రారంభించిన ఉక్కు యాజమాన్యం



గాజువాక: పేద పిల్లలకు మిడ్-డే భోజనాన్ని విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆర్ఐఎన్ఎల్ ఉక్కు యాజమాన్యం శుక్రవారం ప్రారంభించింది. పెదగంట్యాడ, ఉక్కునగరంలోని విశాఖ విమల విద్యాలయంలోని చదువుతున్న పేద విద్యార్థులకు సి.యస్.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా ఉక్కు డైరెక్టర్ కె.సి.దాస్ మాట్లాడుతూ పరిసరప్రాంతాల అభివృద్ధి, సంక్షేమంకోసం ఆర్ఐఎన్ఎల్ ఎప్పుడూ పాటు పడుతుందని అన్నారు.

ముఖ్యంగా విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. సి.యస్.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రామాన్ని తన చేతులుమీదుగా ప్రారంభించడం చాలా ఆనందం ఉందని అన్నారు. ఒక ఏడాది కాలానికి పోషకమైన మద్యాహ్నం భోజనం అందించేందుకు అక్షయపాత్రఫౌండేషన్ సంస్థతో ఆర్ఐఎన్ఎల్ ఒప్పందం చేసుకుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన డైరెక్టరు పి.కె.మహాపాత్రో, సీనియర్ అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సియస్ఆర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పురోగతికి ప్రతి పౌరుడూ ఉద్యమించాలి

### చరిత్ర ఉపన్యాసకురాలు వి.వి.ఎన్ మహాలక్ష్మీ ఉద్ఘాటన




అమలాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ 63వ,దినోత్సవా సభను స్థానిక సాహితి,సాంస్కృతిక సేవా సంస్ద 'తెలుగు బారతి' ఘనంగా శుక్రవారం నాడు నిర్వహించాంది. రాష్ట్రం కోసం ఆత్మర్పణంగా వించిన 'అమరజీవి'పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ అవతరణకు కృషి చేసిన తెలుగు ప్రాంత ప్రజానాయకులకు సభ ఘనంగా జోహార్లుర్పించి వారి వారి సేవాలను కోనియాడారు.సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఏ.ఎస్.ఉన్. మహిళాకళాశాల అధ్యపకురాలు అయ్యగారి విజయ సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ స్వరాష్ట్రంకోసం శ్రమతో తెలుగు రాష్ట్రాన్ని సాధించుకున్నారని పేర్కోన్నారు. మనరాష్ట్రం స్వయం పోషకత్వం దాశగా పురోగతి చెందటానికి రాష్ట్ర వనరులపై ప్రతి తెలుగు పౌరుడు ధృషి కేంద్రకరించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేసారు.ప్రముఖ సాహితీవేత్త డా.శ్రీపాద రామకృష్ణ సభకు అధ్యక్షత వహించారు.ఆయనమాట్లాడుతూ తెలుగువారి సామాజిక,రాజకీయ వైభవ సునరుజ్జీవనానికి నడంకట్టాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో హనుమాన్ టేలంట్ హైస్కూల్ విధ్యార్ధిని విధ్యార్ధులకు పి.ఆర్.డివిజన్ డి.ఇ.ఇ చోడపనీడి వేణుగోపాలస్వామి పుస్తాకాలు,పెన్నులు,పెన్సిళుళ్ళ,బిస్కట్లు,మిఠాయి పంపిణి చేసారు.

సభలో 'తెలుగుభారతి'కన్వినర్లు బి.ఎస్.రాజు, అంకం రంగారావు,సాహితీవేత్తలు తోపెల్ల ప్రభాకరం,మారేపల్లి యజ్ఞనారాయణ,పుత్సాకృష్ణ కామేశ్వర్,విశ్రాంత బ్యాంకు అధికారులు పేరి లక్ష్మీనరసింహం,కూచిమంచి రాంబాబు,రైతు నాయకులు బుద్ధరాజు సుబ్రహ్మణ్య రాజు,సినీ, నాటక కళాకారులు కె.భద్రాజీ,నామాన దుర్గారావు,రమణ తదితరులు పాల్గొని తెలుగు తల్లికి నివాళులర్పించారు.తోలత విద్యార్థిని, విధ్యార్ధులు'మాతెలుగుతల్లికి మల్లెపూదండ'గీతాన్ని గీతాన్ని గానంచేసి వందనాలు అర్పించారు.

## లాంగ్ మార్చ్‌పై నియోజకవర్గంలో జనసేన పార్టీ రెడీ



నర్సీపట్నం: నియోజకవర్గం లో గల నాతవరం గ్రామం నందు ఈరోజు భవన నిర్మాణా కార్మికులు సమస్యలపై జనసేన పార్టీ నాయకులు రాజాన వీర సూర్యచంద్ర గారి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల తో సమావేశమయ్యారు. నవంబర్ 3న పవన్ కళ్యాణ్ గారు తలపెట్టిన లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని గురించి ఆ కార్యక్రమాన్ని పాల్గొనవలసిందిగా అక్కడ ఉన్న భవన నిర్మాణా కార్మికులకి పిలుపునిచ్చారు. అక్కడ ఉన్న కార్మికులు తమ తమ సమస్యలు గురించి జనసేన పార్టీ వారికి విన్నవించుకున్నారు. తమ సమస్యలపై జనసేన పార్టీ పోరాడాలని పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లాలని కార్మికులు జనసేన పార్టీకి విన్నవించుకున్నారు. భవన నిర్మాణ కార్మికులు, పుట్టి వర్కర్స్, టైల్స్ మేస్త్రీలు, ఎలక్ట్రికల్ వర్కర్స్, ప్లంబింగ్ వర్కర్స్, సీలింగ్ వర్కర్స్, పెయింటింగ్ వర్కర్స్, రాడ్ బెండింగ్ వర్కర్స్, ట్రాక్టర్ యజమానులు మరియు తోపుడు బండి యజమానులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేశారు.భవన్ నిర్మాణా కార్మికులు మరియు తదితర సంఘాల నాయకులు ఈ ఆదివారం జరగబోయే లాంగ్ మార్చ్ విజయవంతం హామీ ఇచ్చారు చేస్తామని మేమందరం పాల్గొంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు వరహాలు, బాలరాజు, రాజు, మల్లయ్య పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు గుడివాడ కృష్ణ, దీ.మురళి, ఎ.భాస్కర్, రమేష్, మారిశెట్టి రాజా, ఊడి చక్రవర్తి, చిరంజీవి పాల్గొన్నారని నర్సీపట్నం విజయభాను ప్రతినిధికి రాజాన వీర సూర్యచంద్ర నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జీ తెలిపారు.

## ఇసుక సమస్యను తక్షణమే పరిష్కరించాలి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



సింధియా(ములగాడ): రాష్ట్రం ప్రభుత్వం భవననిర్మాణ కార్మికులు ఎదుర్కోంటున్న ఇసుక సమస్యను తక్షణమే పరిష్కరించాలని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు డిమాండ్ చేసారు. పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గ తెదేపా శ్రేణులు ఆద్వర్యంలో వైకాపా ప్రభుత్వం తీసుకున్న నూతన ఇసుక పాలసీ విధానాన్ని నిరసిస్తూ శుక్రవారం జీవీయంసీ 47వ వార్డు గుల్లల పాలెం ప్రభుత్వ ఆసుపత్రి, అన్నా కేంటీన్ సమీపం వద్ద వార్డు తెదేపా అధ్యక్షులు, కార్యదర్శులు నిరాహార దీక్షలను చేపట్టారు. రావాలి ఇసుక...కావాలి ఇసుక అంటూ నినాదాలు చేసారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ దీక్షను ఎమ్మెల్యే గణబాబు నిమ్మరసం ఇచ్చి విరమింపజేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి ఇసుక విదానంపై చిత్తశుద్దిలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 5నెలలు గుడుస్తున్న ఇప్పటికి ఇసుకపై సరైన క్లారిటీ ఇవ్వక పోవడంవలన, ఇసుక లేక భవననిర్మాణకార్మికులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వైయస్ జగన్ పాలన పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల వలన పలు రంగాలు క్షీణించాయని ధ్వజమెత్తారు. తక్షణమే ఇసుకను అందుబాటులోనికి తీసుకొనిరావాలని, భవననిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

లేని యెడల తెదేపా భవననిర్మాణ కార్మికులకు అండగా ఉంటూ పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 47వవార్డు అధ్యక్షులు వంశీకిషోర్‌యాదవ్, 49వ వార్డు తెదేపా అద్యక్షులు మజ్జిసోమేష్, జింక్ ఆంజినేయస్వామి ఆలయ చైర్యపర్సన్, విశాఖ అర్భన్ జిల్లా తెదేపా మహిళా విభాగ అధ్యక్షురాలు కొత్తపల్లిప్రభావతి, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలు ఆపండి



విశాఖ సిటీః పత్రికా స్వేచ్ఛ దుర్వినియోగమవుతోందన్నది నిర్వివాదాంశం. వాక్ స్వాతంత్ర్యానికి ఉన్నట్లే పత్రికా స్వేచ్ఛకీ పరిమితులున్నాయి. వైకాపా ప్రభుత్వం ఏదో పత్రికా స్వేచ్ఛని కాలరాసినట్లు మీడియాలో ఒక వర్గం దుష్ప్రచారం ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ చేస్తోంది. గ్రామ సచివాలయాల స్థాయికి పాలన తీసుకు వెళ్లింది. అలాగే అవాస్తవాలు, దుష్ప్రచారాలూ, బురదజల్లడాలూ జరిగితే ఆయా శాఖల కార్యదర్శులే ఖండనలు ఇచ్చేలా, ఇతర చర్యలు తీసుకునేలా జీవో ఇచ్చారు. దీని వల్ల పత్రికా స్వాతంత్ర్యానికి భంగం ఎక్కడ కలుగుతుంది. అవినీతి, అక్రమాలు, బాధ్యతా రాహిత్యం ఎక్కడున్నా సహించరాదు. చట్టాలకు ఎవరూ అతీతులు కారు. ప్రభుత్వం మీద సహేతుక విమర్శ దుష్ప్రచారం కాదు. దాన్ని ఆహ్వానిస్తాం. నిర్మాణాత్మక విమర్శలు స్వీకరిస్తాం. కానీ ప్రభుత్వ ప్రతిష్టను, వ్యక్తి ప్రతిష్టను దిగజార్చి ప్రజల్లో అపోహలు, అనుమానాలు, తద్వారా వ్యతిరేకత వ్యాప్తి చేసే వారికి అదుపు తప్పదు. పత్రికా వ్యవస్థ మీద జగన్ గారికి అపారమైన గౌరవం ఉంది. కానీ రాజకీయ ఎజెండాతో దుష్ప్రచారాలు జరిగితే, అప్రదిష్టపాలు చేస్తే ఎదుర్కొనే హక్కు ప్రభుత్వ శాఖలకు ఉంది. సిబిఐ కోర్టులో హాజరు మినహాయింపు నిరాకరిస్తూ ఇచ్చిన తీర్పుమీద అప్పుడే ఎంత దుష్ప్రచారం మొదలైందో చూస్తున్నాం. జగన్ మీద బనాయించిన కేసులన్నీ రాజకీయ కుట్రతో పెట్టినవే.. వాటిని జనం నమ్మలేదు కనుకే ఇంత భారీ ఎత్తున గెలిపించారు. సిబిఐ నిర్ణయం మీద హైకోర్టుకి సుప్రీం కోర్టుకి వెళతారు.. కోర్టు రాజ్యాంగ వ్యవస్థ అయినపుడు దాని ముందుకు వెళ్లటానికి ఇబ్బంది ఎందుకు? అంతిమంగా జగన్ నిర్దోషిగా బయట పడతారు. కనుక దుష్ప్రచారాలు మానండి.

## యెనో యాప్ ద్వారా నగదు విత్‌డ్రా సులభం

### - ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ నరసింహమూర్తి




అమలాపురం: భారతీయ స్టేట్ బ్యాంక్ అమరావతి సర్కిల్‌లో నవంబర్ ఒకటవ తేదీ నుండి కార్డు రహిత నగదు దినంగా పరిగణించిన సందర్భంగా అమలాపురం ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వేమూరి నరసింహమూర్తి మాట్లాడుతూ తమ ఖాతాదారులందరినీ ఇకపై ఎటిఎం కార్డు లేకుండానే యెనో యాప్ ద్వారా ఎటిఎం మిషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాలని ఆయన కోరారు. ఇది చాలా సులభమైన ప్రక్రియ అని ముందుగా యెనో యాప్‌ను మీ మొబైల్‌లో డౌన్ లోడ్ చేసుకోవాలని అనంతరం యెనో క్యాస్ అనే మెనూని క్లిక్ చేసిన వెంటనే ఒక ఆరు సంఖ్యల రిఫరెన్స్ నెంబర్ సెట్ చేసుకోవాలన్నారు. అనంతరం తమకు కావాల్సిన నగదు మొత్తాన్ని ఎంటర్ చేయాలన్నారు. అనంతరం తమ మొబైల్‌కు ఎస్ఎంఎస్ ద్వారా మరియు ఇమెయిల్ ద్వారా కూడా ఆరు సంఖ్యల ఒటిపి వస్తుందన్నారు. ఎంటిఎం వద్దకు వెళ్ళి మొదట ఎస్ఎంఎస్ ద్వారా, ఇమెయిల్ ద్వారా వచ్చిన ఆరు సంఖ్యల నెంబర్‌ను నమోదు చేయాలని అనంతరం రిక్వెస్టు చేసిన నగదు మొత్తాన్ని ఫీడ్ చేయాలని, అనంతరం ముందుగా ఇచ్చిన ఆరు సంఖ్యల రిఫరెన్స్ నెంబర్‌ను ఫీడ్ చేయాలని వెంటనే ఎటిఎం మిషన్ క్యాష్ డిస్పెన్స్ చేస్తుందన్నారు. కార్డు రహిత లావాదేవీలకు మార్గం సుగమం చేస్తూ ఈ విధమైన సదుపాయాన్ని ఎస్‌బిఐ కలుగుచేస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ రీజనల్ మేనేర్ నరసింహమూర్తి కోరారు.

# చిరు, చరణ్‌కు ప్రధాని ఆహ్వానం



హైదరాబాద్ : అగ్ర కథానాయకుడు చిరంజీవి, ఆయన కుమారుడు రామ్ చరణ్ కు భారత ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ఆహ్వానం వచ్చిందట. ఇటీవల బాలీవుడ్ సినీ ప్రముఖులను మోదీ దిల్లీకి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో షారుక్ ఖాన్, ఆమీర్ ఖాన్, సోనమ్ కపూర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, రకుల్ ప్రీత్ సింగ్, కంగనా రనౌత్, ఏక్తా కపూర్, రాజ్ కుమార్ హిరాణీ తదితరులు పాల్గొన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని సినీ, టీవీ రంగాలు రూపొందించిన పలు సాంస్కృతిక వీడియోలను మోదీ విడుదల చేశారు. మోదీతో కలిసి కార్యక్రమంలో దిగిన ఫొటోలను సినీస్టార్స్ సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఇలా మోదీ కేవలం బాలీవుడ్ ప్రముఖుల్ని మాత్రమే పిలవడంతో రామ్ చరణ్ సతీమణి ఉపాసన అసంతృప్తి వ్యక్తం చేశారు. దక్షిణాదిని నిర్లక్ష్యం చేశారని, ఇక్కడి వారిని కూడా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

తాజాగా ఇప్పుడు దిల్లీకి రమ్మని మోదీ నుంచి చిరు, చరణ్‌కు ఆహ్వానం వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు చరణ్ ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడినట్లు తెలుస్తోంది. 'నేను, నాన్న ప్రధానిని కలవబోతున్నాం. త్వరలోనే ఇది జరుగుతుంది. ఎన్నికల హడావిడి పూర్తిగా తగ్గిన తర్వాత వెళ్తాం. ఈ సమావేశం కోసం మేం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం' అని ఆయన అన్నట్లు తెలిసింది.

# రూ లక్ష కోట్లు దాటని జీఎస్టీ వసూళ్లు..




న్యూఢిల్లీ : పండుగ సేల్స్ పోటెత్తినా అక్టోబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ లక్ష కోట్ల లోపే నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 5.29 శాతం తక్కువగా అక్టోబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ 95,380 కోట్ల మేర నమోదయ్యాయి. అయితే సెప్టెంబర్‌తో పోలిస్తే జీఎస్టీ వసూళ్లు మెరుగ్గా ఉన్నాయి. సెప్టెంబర్‌లో రూ 91,916 కోట్ల జీఎస్టీ వసూలైంది. మరోవైపు 2018 అక్టోబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ లక్ష కోట్లుగా నమోదవడం గమనార్హం. పండుగలు వచ్చిన అక్టోబర్ మాసంలోనూ జీఎస్టీ వసూళ్లు మెరుగ్గా లేకపోవడం ఆర్థిక వ్యవస్థలో అంతా సవ్యంగా లేదనే సంకేతాలు పంపుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్‌లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్, గృహోపకరణాల సేల్స్ ఆశాజనకంగా సాగినా, ఆటోమొబైల్ సేల్స్ ఆశించిన మేర లేకపోవడం ఆర్థిక మందగమనం ప్రభావమేనని భావిస్తున్నారు.



*శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గంలో రైతు భరోసా పథకంలో ఎదురువ్వుతున్న సమస్యలపై, అలాగే ప్రతి కౌలు రైతుకు మరియు డి పట్టా భూముల రైతులకు వైస్సార్ రైతు భరోసా పథకం అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబుని కలిసిన యువనాయకులు డాక్టర్ ధర్మాన క్రిష్ణచైతన్య*

# అందరి అభినందనలతో విజయాలు సుసాధ్యం

## ఘనంగా వరుణ్ బజాజ్ సీఈవో శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



విశాఖ సిటీ : సంస్థ సిబ్బంది కృషి, పట్టుదల, అంకితభావంతో సమన్వయంగా పనిచేస్తూ యాజమాన్యం సహాయ సహకారాలను పరిపూర్ణంగా పొందిన నాడే ఉత్తమ ఫలితాలు సాధ్యమౌతాయని వరుణ్ బజాజ్ సీఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సీఈవో శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సిరిపురం వరుణ్ బజాజ్‌లో ప్రధాన కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వరుణ్ బజాజ్ జీఎం (సేల్స్ - సిటీ) ప్రకాష్, జీఎం (సేల్స్ - రూరల్) అప్పారావు, వరుణ్ ఫైనాన్స్ & లక్ష్మీ ఫైనాన్స్ జీఎం చినరాజు, అకౌంట్స్ జీఎం రామ్‌చందర్, సేల్స్ ఏఎస్ఎంలు మరియు ప్రధాన కార్యాలయం సహా పలు బ్రాంచీల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

వరుణ్ గ్రూప్ అధినేత ప్రభు కిషోర్ తమ శుభాకాంక్షలను చరవాణి ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా వరుణ్ బజాజ్ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన కస్టమర్ దేవుళ్ల సంతృప్తే మన సంస్థ విజయానికి ముఖ్య కారణమని అన్నారు. అందుకు వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు ముందుగా తెలిపారు. వ్యాపార రంగంలో మన సంస్థ విజయాలు సాధిస్తోందంటే అందుకు అందరి అంకితభావ సేవలే ప్రధానమని అన్నారు. అలాగే యాజమాన్యం కూడా సిబ్బందిని పనివారిగా చూడకుండా తమ సొంత కుటుంబ సభ్యులుగా పరిగణిస్తూ వారికి చేదోడువాదోడుగా నిలిచి అన్ని విధాలా సహాయ సహకారాలందించడమే సంస్థ విజయానికి మూలమని తెలియజేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన అందరికీ అభినందనలు తెలిపారు.



# స్మార్ట్ ఎకో సిస్టమ్‌పై భవిష్యత్తులో ఏయూతో కలిసి పనిచేస్తాం

- ఏయూకు విచ్చేసిన మలేషియా వర్సిటీ ఆచార్యుడు
- ఎంఓయూకు సంసిద్ధత
- మలేషియాకు రావాలంటూ ఆహ్వానం
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని మలేషియా లోని యూనివర్సిటీ టెక్నాలజీ మారా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఆచార్యులు డాక్టర్ నయీమ్ ఎం.ఎస్ హనూన్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. మలేషియా లోని తమ విశ్వవిద్యాలయంతో ఎంఓయూ చేసుకోవాలని ఏయూ వీసీని ఆహ్వానించారు. ఫ్యాకల్టీ ఎక్సేంజ్, సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా కలసి పనిచేయడానికి సందసిద్ధత వ్యక్తంచేశారు. వచ్చే సంవత్సరం తమ విశ్వవిద్యాలయంలో జరిగే సదస్సులో పాల్గొనాలని వీసీని ఆహ్వానించారు. వీరి ప్రతిపాదనలను ఏయూ వీసీ ప్రసాద రెడ్డి స్వాగతించారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం విదేశీ విశ్వ విద్యాలయాలతో సంయుక్తంగా కోర్సుల నిర్వహణకు సిద్ధంగా ఉందని వీసీ ప్రసాద రెడ్డి అన్నారు. రెండు విశ్వవిద్యాలయాలు కలసి ఇంజనీరింగ్ కోర్సును నిర్వహించాలని ప్రతిపాదన చేశారు. ఏయూలో మలేషియా విశ్వవిద్యాలయం ఆచార్యులు అతిధి ప్రసంగాలు, ప్రత్యేక ప్రసంగాలు అందించాలని ఆహ్వానించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కలసి పనిచేయాలని వీసీ వీరిని ఆహ్వానం పలికారు.

చండీగర్‌లోని థాపర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు నీరజ్ కుమార్ మాట్లాడుతూ స్మార్ట్ ఎకో సిస్టమ్‌పై తాము పనిచేస్తున్నాన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలు, స్మార్ట్ హెూమ్ ఆటోమేషన్‌లపై తాను పరిశోధన ప్రాజెక్టులను జరుపుతున్నామన్నారు. భవిష్యత్తులో ఏయూతో కలసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. అనంతరం వర్సిటీ తరపున వీరిని వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

కార్యక్రమంలో ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య సి.హెచ్ రత్నం, ఆచార్య జి.సుధాకర్, ఆచార్య చల్లా రామక్రిష్ణ, ఆచార్య వి.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ అభ్యర్థనకు కోర్టు తిరస్కరణ

- వ్యక్తిగత హాజరునుంచి మినహాయింపు ఇవ్వలేం
- కోర్టుకు వెళ్లిన విజయసాయిరెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ అభ్యర్థనను నాంపల్లి సీబీఐ కోర్టు తిరస్కరించింది. అక్రమాస్తుల కేసు వ్యవహారంలో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 18వ తేదీన వాదనలు ముగియగా, శుక్రవారం తీర్పు వెల్లడించింది కోర్టు. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్ హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు హాజరయ్యారు.

# భక్తుల చెంతకే సింహాద్రి నాధుడు



సింహాచలం: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా శుక్రవారం సింహాచల దేవస్థానంనకు చెందిన ప్రచార రథం ద్వారా మూడు నెలల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భక్తులు చెంతకే స్వామి వారు అనే కార్యక్రమం ద్వారా భక్తులు స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాట్లు దేవస్థాన అధికారులు చేపట్టారు కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికోసం ఈరోజు అప్పన్న ప్రచార స్వామి దేవస్థానం దేవస్థానం ఈ ఓ ఎం వెంకటేశ్వరరావు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చెందిన ఏఈవోలు సూపర్నెంట్ లు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ దసరా దీపావళి సెలబ్రేషన్స్

విశాఖపట్నం : సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ కాకినాడ మరియు రాజమహేంద్రవరం షాపింగ్ మాల్స్‌లో దసరా దీపావళి సెలబ్రేషన్లను సెప్టెంబరు 25 నుండి అక్టోబరు 31 వరకు నిర్వహించడం జరిగింది. ఈ సెలబ్రేషన్స్‌లో భాగంగా ప్రతి రోజూ గంట గంటకు డ్రా, వారం వారం డ్రా మరియు బంపర్ డ్రా బహుమతులు ప్రకటించటం జరిగింది. డైలీ డ్రాలో గంట గంటకు బహుమతులు గెలుపొందిన వారికి ప్రతి రోజూ బహుమతులు అందజేయటం జరిగింది. వీక్లీ డ్రాలో గెలుపొందిన విజేతలకు కూడా బహుమతులు అందజేయటం జరిగింది. దసరా దీపావళి సెలబ్రేషన్స్ బంపర్ డ్రా నవంబరు 2 శనివారం తీయటం జరుగుతుంది.

రాజమహేంద్రవరం బంపర్ డ్రాకు ముఖ్య అతిథులుగా శ్రీఘుకోళపు శివరామ సుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం వై.ఎస్.ఆర్.సి.పి. కోఆర్డినేటర్ మరియు రౌతు సూర్యప్రకాశరావు, మాజీ శాసన సభ్యులు విచ్చేయుచున్నారు.

తేది: 2-11-2019, సమయం : మ. 12.00 గం.లకు, ప్రదేశం : సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్, కోటగుమ్మం, రాజమహేంద్రవరం. కాకినాడ బంపర్ డ్రాకు ముఖ్య అతిథులుగా కరణం కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కాకినాడ విచ్చేయుచున్నారు. తేది: 2-11-2019, సమయం : సా. 07.00 గం.లకు ప్రదేశం : సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్, టౌన్‌హాల్ రోడ్, కాకినాడ.

# జిల్లా సమగ్రాభివృద్ధికి అందరూ సహకరించాలి

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు .. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లా సమగ్రాభివృద్ధి అందరూ సహకరిచాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతారణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఆంధ్రాయూనివర్శిటీ కన్వెన్షన్ సెంటర్, బీచ్ రోడ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు నెలలోనే గ్రామ/ వార్డు సచివాలయాలు ఏర్పాటు, అందులో యువతకు ఉపాధి, గ్రామ వాలంటీర్లు ఏర్పాటు చేశారన్నారు. ఆటో యజమానులకు ఆర్థిక సహాయం కింద సంవత్సరానికి పది వేల రూపాయలు, వైఎస్సార్ రైతు భరోసా కింద రైతులకు 13,500 రూపాయలు, వైఎస్ఆర్ కంటి వెలుగు, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. పాడేరులో వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం జి.ఓ.కూడా జారీ చేసిందని, విశాఖపట్నం జిల్లా సమగ్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు. వివిఎంఆర్డిఏ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ నవంబరు 1వ తేది చరిత్రలో నిలిచిపోయిన రోజని, పొట్టి శ్రీరాములు దీక్ష చేసి అమరులైన తరువాత ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందన్నారు. అనకాపల్లి శాసన గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారన్నారు. శాసన సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఒక పండగలా చేసుకుంటున్నామన్నారు. అనంతరం దేశ నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీఆర్డిఎ పిడి వి. విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో రమణమూర్తి, సోషల్ ఫారెస్టు అధికారి జ్యోతి, ఎపిఐఐసి ఉప కలెక్టర్ ఎస్. డి. అనిత, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు తనూజ రాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సీతా మహా లక్ష్మి, డి.సి.ఓ. ఎం.డి. మిల్టన్, పర్యాటక శాఖ అధికారులు పూర్ణిమ దేవి, తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com